Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో.. ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు. నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
PRAJA TELEVISION The People's Favour
ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 305 | హైదరాబాద్ | ఆదివారం 20 సెప్టెంబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR




## 1 నుంచి ఆధార్ ఉంటేనే గ్యాస్

### ఎస్పీజీ సిలిండర్ల బుక్కింగ్‌కు బయోమెట్రిక్ తప్పనిసరి: కేంద్రం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19 (ప్రజాతీర్పు)

సబ్సిడీ వంటగ్యాస్ బుకింగ్‌కు అక్టోబర్ 1 నుంచి ఆధార్ బయోమెట్రిక్ ధ్రువీకరణ తప్పనిసరి కానుంది. ఇప్పటికే ధ్రువీకరణ పూర్తి చేసిన వారికి ఎలాంటి ఇబ్బందీ లేదు. ఇంకా చేసుకోనివారు మాత్రం మార్కెట్ రేట్(మ్ఘితీఎవ్ తీఫ్వ)కు ఎల్పీసీ సబ్సిడీ సిలిండర్లను కొనుగో లు చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు శనివారం కేంద్రం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇంకా ఈ ప్రక్రియను పూర్తి చేయని వారు, ధ్రువీక రణ పూర్తయిన తర్వాత సబ్సిడీ రీఫిల్ బుకింగ్‌ను ప్రారంభిం చవచ్చని మంత్రిత్వ శాఖ తెలిపింది. సెప్టెంబర్ 19 నాటికి 27.43 కోట్ల మంది, అంటే 89.9 శాతం గృహ ఎల్పీజీ వినియోగదారులు

-2వ పేజీలో

# లైట్ తీస్కో!

## సర్కారుపై బీఆర్ఎస్ తీరు..

### విచారణలో ఏం తేలదన్న ధీమా

- గతంలోనూ పలు విచారణలు
- అన్ని ఎలుకను పట్టిన చందమే..
- సర్వేలు చేస్తున్నా బేఫికర్.. రేవంత్ ఆస్తులపై విచారణ జరిపించాలని కౌంటర్
- సిట్టింగ్ జడ్జితో ఇద్దరి ఆస్తులపై విచారణ జరిపించాలని డిమాండ్
- చివరికి ఏం జరగనుందని చర్చ



మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు చెందిన ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రం మొదటి నుంచీ వార్తల్లో ఉంది. ఇప్పుడు తెలంగాణ రాజకీయం మొత్తం దాని చుట్టే తిరుగుతుంది. ఏకంగా వెయ్యి ఎకరాల్లో ఫాంహౌస్ ఉందని పదేపదే చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మాత్రం 67 ఎకరాలకే పరిమితమయ్యారు.

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

అంతటితో ఆగకుండా కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ భూముల లెక్కలు తేల్చాలని అధికార యంత్రంగాన్ని ఆదేశించారు. అసెంబ్లీలో ఆయన ఆదేశించడమే తరువాయి అధికారులు రంగంలోకి దిగారు. మూడు రోజులుగా ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రం వద్ద సర్వే నిర్వహిస్తున్నారు. అలాగే, సిది ్దపేట జిల్లాలో హరీశ్‌రావు, ఆయన బంధువులకు సంబంధించి భూములపై కాం గ్రెస్ ఎంపీ, ఎమ్మెల్సీల బృందం విచారణ పేరిట వెళ్లి వచ్చింది. ఇంత జరుగు తున్నా.. బీఆర్ఎస్ మాత్రం ఈ వ్యవహారాన్ని చాలా లైట్‌గా తీసుకుంటుంది. ఆరోపణలు చేయడం కాదు... నిరూపించాలని కౌంటర్ ఎటాక్ చేస్తోంది.

**గతంలోనూ విచారణలు.. :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌ను టార్గెట్ చేసింది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌లపై కాళేశ్వరం కమిషన్, ఫోన్‌ట్యాపింగ్‌పై సిట్ విచారణ,

-2వ పేజీలో

## కర్బన ఉద్గారాల పాపం అభివృద్ధి చెందిన దేశాలదే!

### అభివృద్ధి చెందుతున్న దేశాలను అన్యాయంగా నిందిస్తున్నారు

- అణు శక్తి ఉత్పత్తి దిశగా భారత్ ముందడుగు
- పర్యావరణ పరిరక్షణలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది
- పర్యావరణం, వాతావరణంపై సదస్సులో మోదీ



న్యూఢిల్లీ, సెప్టెంబరు 19 (ప్రజాతీర్పు)

అభివృద్ధి చెందిన దేశాలు భారత్ కంటే ఆరు రెట్లు ఎక్కువ తలసరి కర్బన ఉద్గారా లను విడుదల చేస్తున్నాయని, అయినప్పటికీ వాతావరణ మార్పుల దుష్పరిణామాలకు గాను అభివృద్ధి చెందుతున్న దేశాలను అన్యా యంగా నిందిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. పర్యావరణం, వాతావరణంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును ఆయన శనివారం ప్రారంభించారు. పర్యావ రణ నిపుణులు, సుప్రీంకోర్టు న్యాయమూ ర్తులు, న్యాయ నిపుణులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. అణు శక్తి ఉత్పత్తి దిశగా భారత్ వేగంగా

-2వ పేజీలో

## లక్ష డాలర్ల ఫీజు ఇంకో ఏడాది

### కొత్త హెచ్1బీ వీసాలపై ట్రంప్ నిర్ణయం

అధికారిక ఉత్తర్వులు జారీ

వీసా పరిశీలన మరింత కఠినం



వాషింగ్టన్, సెప్టెంబరు 19 (ప్రజాతీర్పు)

కొత్త హెచ్1బీ వీసా దరఖాస్తులపై ఇంకో ఏడాది లక్ష డాలర్ల ఫీజు వసూలు చేయాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయించారు. ఈ మేరకు ఆయన శు క్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసినట్లు వైట్‌హౌస్ ప్రకటించింది. ప్రభుత్వ విభాగాలు మరింత సమన్వయంతో పనిచేయడం ద్వారా హెచ్1బీ వీసాల దరఖాస్తులను నిశితంగా పరిశీలించాలని ట్రంప్ మరో ఉత్తర్వు ద్వారా ఆదేశించారు. 2025లో మొదటిసారి లక్ష డాలర్ల ఫీజును ప్రవేశపెట్టాక ఐటీ ఔట్‌సోర్సింగ్ కంపెనీల నుంచి వచ్చే హెచ్1బీ వీసా దరఖాస్తులు 92 శాతం వరకూ

-2వ పేజీలో

## జూరాల కింద ఎకరం ఎండినా వదిలిపెట్టం

### దానం నాగేందర్‌పై హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి సిగ్గుచేటని వ్యాఖ్య.. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

నాగర్‌కర్నూల్, సెప్టెంబరు 19 (ప్రజాతీర్పు)

తమకు రాజకీయం కంటే రైతు ప్రయోజనమే ముఖ్యమని, ఎల్‌నినో పేరు చెప్పి ప్రభుత్వం నీరివ్వకుంటే జూరాల చివరి ఆయకట్టు వరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హెచ్చరించారు. శనివారం వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణం సుభాష్ చౌరస్తాలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో రైతుల సమస్యలపై ప్రసంగించారు. "సీఎం రేవంత్‌రెడ్డి చాలా నిజాయతీ గల మోసకారి. వెనకటి ఇందిరమ్మ రోజులు తెస్తానని చెప్పారు. అన్నట్లే రాష్ట్రంలో రైతులకు కరెంట్ కోతలు, యూరియా కష్టాలున్న రాజ్యం తెచ్చారు. రాష్ట్రంలో ఐదు, ఆరు గంటలకు మించి విద్యుత్తు ఇచ్చే పరిస్థితి లేదు. పాలమూరు బిడ్డనని చెప్పుకొనే ఆయన ఇక్కడి రైతుల నోట్లో మట్టికొట్టి 100 టీఎంసీలు శ్రీశైలం నుంచి వెలిగొండకు, పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమకు తన గురువుకు గురుదక్షిణ కింద అప్పజెప్పారు. జూరాల ద్వారా స్థానిక రైతులకు 18 టీఎంసీలే ఇచ్చారు. కేఎల్ఐ కింద ఐదు పంపుల్లో మూడైనా సరిగ్గా నడపడం లేదు. ఇప్పటికి 10 టీఎంసీలకు మించి నీటిని ఇవ్వలేదు. ఉదయం జూరాల సీఈతో మాట్లాడితే.. ఎగువ నుంచి నీరు

-2వ పేజీలో





## ఆకర్షణీయ రంగుల్లో యూనిఫాం ఇద్దాం

### ఉన్నతాధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబరు 19 (ప్రజాతీర్పు)

రాష్ట్రంలోని పాఠశాలల విద్యార్థులకు అందించే యూనిఫాం మరింత ఆకర్షణీయమైన రంగుల్లో ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. డిజైన్లలో వైవిధ్యానికి ప్రయత్నించాలని అధికారు లను ఆయన ఆదేశించారు. ఏకరూప దుస్తులు, ఇతర సామగ్రి పంపిణీపై సీఎం శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక జత యూనిఫాం పంపిణీ పూర్తయిందని, రెండో జతను ఈ నెలాఖరులోగా అందజేస్తామని సీఎంకు అధికా రులు వివరించారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యా ర్థులకు రెండు జతల యూనిఫాంలు అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలోని హాస్టళ్ల విద్యార్థులకు నోటు పుస్తకాలు, ప్లేట్లు,

-2వ పేజీలో

## యుద్ధానికి మూల్యం చెల్లిస్తున్నారు

### ఇరాన్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతోంది

వర్చువల్ ఇంటర్వ్యూలో నోబెల్ గ్రహీత నర్గీస్ వ్యాఖ్యలు



దుబాయ్, సెప్టెంబరు 19

అమెరికా ఆంక్షలు, ఏడాదిన్నర కాలంగా కొనసాగుతున్న యుద్ధాలకు మూల్యాన్ని ఇరాన్ ప్రజలు చెల్లిస్తున్నారని ఆ దేశానికి చెందిన ప్రము ఖ మానవ హక్కుల ఉద్యమకారిణి, నోబెల్ గ్రహీ త నర్గీస్ మహ్మదీ(54) వ్యాఖ్యానించారు. ఆర్థిక ఇబ్బందులు, బలగాల అణచివేత కారణంగా సామాన్యులు ఊపిరాడక

-2వ పేజీలో

## ఇక అప్పులపైనే ఆధారపడం

### ఆర్థిక వనరుల సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి

- కీలక ప్రాజెక్టులకు నిధుల కోసం ప్రైవేటు పెట్టుబడులపై దృష్టిపెడతాం... పెట్టుబడిదారుల నష్టభయం తగ్గించేలా ప్రభుత్వ నిధులను వ్యూహాత్మకంగా వినియోగిస్తాం
- 30 వేల ఎకరాల్లో నెట్‌జీరో మెగాసిటీగా భారత్ ఫ్యూచర్ సిటీ



న్యూఢిల్లీ, సెప్టెంబరు 19 (ప్రజాతీర్పు)

తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని చేరుకోవడం కోసం ఇకపై కేవలం ప్రభుత్వ రుణాలపైనే ఆధారపడే పాత విధానానికి స్వస్తి పలుకుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. మౌలిక వసతుల కల్పనకు నిధులు సమకూర్చుకొనే విధానంలో కచ్చితమైన మార్పు రావాలని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో ఢిల్లీలో శనివారం జరిగిన 'వికసిత్ భారత్ దిశగా దేశ ప్రయాణానికి ఆర్థిక వనరుల సమీకరణ'సదస్సులో తెలంగాణ నుంచి భట్టి విక్రమార్కతోపాటు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు, ఇతర కీలక ప్రాజెక్టుల కోసం ఇకపై ప్రైవేటు పెట్టుబడులు, సంస్థాగత నిధులు, సావరిన్ ఫండ్స్‌ను భారీగా సమీకరించే నమూనా వైపు రాష్ట్రం దృష్టి సారిస్తోందని చెప్పారు. ప్రాజెక్టుల్లో పెట్టుబడిదారుల రిస్క్‌ను తగ్గించడానికి, వయబిలిటీ గ్యాప్ పూడ్చడానికి ప్రభుత్వ నిధులను వ్యూహాత్మ కంగా వినియోగిస్తామన్నారు. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యాలు (పీపీపీ), గ్రీన్ బాండ్లు, బ్లెండెడ్ ఫైనాన్స్ మార్గాలను మరింత బలోపేతం చేస్తామని భట్టి వివరించారు. దేశాన్ని 2047 నాటికి అభివద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే

-2వ పేజీలో

## కర్బన ఉద్గారాల పాపం

# అభివృద్ధి చెందిన దేశాలదే!



(మొదటి పేజీ తరువాయి)

ముందుకు సాగుతోందని మోదీ చెప్పారు. అయితే, పర్యావరణ పరిరక్షణ గురించి మాట్లాడే కొందరు వ్యక్తులు ప్రభుత్వ అణు కార్యక్రమాలను అడ్డుకోవడానికి కోర్టులో కేసులు వేస్తున్నారని, స్వచ్ఛమైన ఇంధన వ్యవస్థలను వ్యతిరేకిస్తున్నారని తప్పుపట్టారు. కర్బన ఉద్గారాలకు సంబంధించి అభివృద్ధి చెందుతున్న దేశాలపై నిందలు వేయడం సరైంది కాదన్నారు. వాస్తవానికి తలసరి కర్బన ఉద్గారాల విషయంలో భారత్ వాటా ప్రపంచ సగటులో సగం కంటే తక్కువగానే ఉందని వెల్లడించారు. అభివృద్ధి చెందిన దేశాలు అధికంగా కర్బన ఉద్గారాలకు, తద్వారా పర్యావరణ మార్పులకు కారణమవుతున్నాయని తేల్చి చెప్పారు. ఈ విషయాన్ని ప్రపంచమంతటా గట్టిగా చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. భారతదేశం ప్రపంచంలోని ఇతర దేశాలతో కలిసి పనిచేస్తోందని, పర్యావరణ పరిరక్షణలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోందని ప్రధాని వివరించారు. భారతదేశ అభివృద్ధి వేగవంతమైనది, సుస్థిరమైనది అని వ్యాఖ్యానించారు. పునరుత్పాదక ఇంధనంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టామని, నిర్ణీత గడువు కంటే ముందే పారిస్(కాప్21) ఒప్పందాల ప్రకారం తన బాధ్యతలను నెరవేర్చిన ఏకైక జీ20 దేశం భారత్ అని పేర్కొన్నారు. నవ భారతం శక్తి ఇదేనని అన్నారు. శిలాజేతర ఇంధనాలు, సౌరశక్తి సామర్థ్యం, కర్బన ఉద్గారాల నియంత్రణ వంటి కీలక అంశాల్లో భారతదేశ పనితీరుపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోందని తెలియజేశారు.

గత 12 ఏళ్లలో ఇండియాలో పవన విద్యుత్ సామర్థ్యం మూడు రెట్లు పెరిగిందని, జల విద్యుత్ సామర్థ్యంలోనూ గణనీయమైన వృద్ధి నమోదైందని, ప్రస్తుతం అణు విద్యుత్ ఉత్పత్తి దిశగా దేశం వేగంగా అడుగులు వేస్తోందని మోదీ స్పష్టంచేశారు. అణుశక్తికి సంబంధించిన పనులను ముందుకు తీసుకెళ్తున్నామని, వీటిని దయచేసి ఎవరూ అడ్డుకోవద్దని కోరారు. అణుశక్తి రంగంలోకి ప్రైవేట్ సంస్థలను తీసుకొస్తున్నట్లు చెప్పారు. తమ ప్రయత్నాల ఫలితంగా భారతదేశపు శిలాజేతర ఇంధన సామర్థ్యం 400 శాతం పెరిగిందని హర్షం వ్యక్తంచేశారు.

**160 గిగావాట్ల సౌరశక్తి సామర్థ్యం**

గత 12 ఏళ్లలో పర్యావరణానికి సంబంధించిన ప్రతి రంగంలోనూ, ప్రతి విభాగంలోనూ భారత్ అసాధారణ పురోగతిని సాధించిందని ప్రధాని వివరించారు. 12 ఏళ్ల క్రితం దేశంలో సౌరశక్తి సామర్థ్యం కేవలం 2 గిగావాట్లు ఉండేదని, నేడు అది 160 గిగావాట్లను దాటిందని గుర్తుచేశారు. 'పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన' ద్వారా ఇళ్లను సౌరశక్తి ఉత్పత్తి కేంద్రాలుగా మార్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఈ పథకం కింద 50 లక్షలకు పైగా ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇది అనేక దేశాల్లోని మొత్తం ఇళ్ల సంఖ్య కంటే ఎక్కువ అని పేర్కొన్నారు.

2014కు ముందు దేశంలో ఏటా 3,000 ఎలక్ట్రానిక్‌వాహనాలు(ఈవీ) మాత్రమే అమ్ముడయ్యేవని వెల్లడించారు. గత ఏడాది 25 లక్షల ఈవీలు అమ్ముడయ్యాయని, ఇది నమ్మశక్యంకాని వృద్ధి అని ఉద్ఘాటించారు. ఇది మన పర్యావరణానికి మేలు చేస్తోందన్నారు. ఫాస్ట్‌ట్యాగ్‌ల వల్ల టోల్ ప్లాజాల వద్ద వేచి ఉండే సమయం, ఇంధన వృథా గణనీయంగా తగ్గాయని ప్రధాని తేల్చిచెప్పారు. పర్యావరణానికి ప్లాస్టిక్ వ్యర్థాలు ఒక ప్రధాన సవాలుగా మారాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఇప్పటికే సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించినట్లు చెప్పారు. 'రెడ్యూస్, రీయూజ్, రీసైకల్' అనే విధానాన్ని ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఇక అప్పులపైనే ఆధారపడం

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యంతో సాగుతున్న వికసిత్ భారత్ ప్రయాణంలో తెలంగాణ కీలక భూమిక పోషిస్తుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. 202526 నాటికి తెలంగాణ జీఎస్‌డీపీ రూ. 17.82 లక్షల కోట్లకు చేరిందన్నారు. ప్రస్తుత ధరల ప్రకారం ఇది 10.7 శాతం వృద్ధి అని.. స్థిర ధరల ప్రకారం వాస్తవ జీఎస్‌డీపీ వృద్ధి 8.5 శాతంగా అంచనా వేశామని తెలిపారు. రాష్ట్ర తలసరి ఆదాయం జాతీయ సగటు రూ. 2,19,575తో పోలిస్తే దాదాపు రెండింతలు ఎక్కువగా ఉండి రూ. 4,18,931కి చేరిందని భట్టి గుర్తుచేశారు. ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ వాటాను ప్రస్తుతం ఉన్న 5 శాతం నుంచి 10 శాతానికి పెంచడమే లక్ష్యమని వివరించారు. రాష్ట్ర సమతుల్య అభివృద్ధి కోసమే క్యూర్, ప్యూర్, రేర్ అనే ప్రత్యేక నమూనాను అమలు చేస్తున్నట్లు భట్టి వివరించారు. అలాగే దేశంలోనే తొలి నెట్‌జీరో, ఏఐ ఆధారిత గ్రీన్ మెగాసిటీగా 30 వేల ఎకరాలకుపైగా విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నామని భట్టి వెల్లడించారు.

**యువతే తెలంగాణ అసలైన బలం...**

రాష్ట్ర యువతే తెలంగాణ అసలైన బలమని భట్టి పేర్కొన్నారు. ఉన్నత విద్యకు, పరిశ్రమల అవసరాలకు మధ్య ఉన్న దూరాన్ని తగ్గించేందుకు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. సామాజిక భద్రత, మెరుగైన వైద్యం, మహిళా సాధికారతతో కూడిన సమ్మిళిత అభివృద్ధే రాష్ట్ర విధానమని భట్టి వివరించారు.

## కేజ్రీవాల్‌కు 'సర్' నోటీసులు

**ఆయన కుటుంబ సభ్యులకు కూడా.. ఈసీపై ఆప్ విమర్శలు**



ఢిల్లీలో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా ఎన్నికల సంఘం అధికారులు మాజీ సీఎం, ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్, అతని కుటుంబ సభ్యులు నలుగురికి నోటీసులు జారీ చేశారు. న్యూఢిల్లీ-40 అసెంబ్లీ నియోజకవర్గ ఓటరైన కేజ్రీవాల్, అతని భార్య, కుమారుడు, తల్లిదండ్రులకు నోటీసులు జారీ చేయడం పట్ల ఆమ్ ఆద్మీ పార్టీ విస్మయం వ్యక్తం చేసింది. 'ఈ దేశంలో జరుగుతున్నదంతా పరమేశ్వరుడిని సంతోషపెట్టడానికేనా? మూడుసార్లు ఢిల్లీకి సీఎంగా పనిచేసిన కేజ్రీవాల్‌తో పాటు, అతని కుటుంబ సభ్యుల ఓట్లు గల్లంతు కావడం ఎలా సాధ్యం' అని పేర్కొన్నది. కాగా, ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు సైతం నోటీసులు జారీ చేసినట్టు ఈసీ తెలిపింది. ఓటరు జాబితాలో ఆమె పేరులో తేడా కన్పించడంతో నోటీసులు పంపినట్టు తెలిపింది. ఈ ఏడాది జూన్‌లో ప్రారంభమైన సర్ ప్రక్రియ తర్వాత 1.45 కోట్లు ఉండే ఢిల్లీ ఓటర్లను 97.5 లక్షలకు తగ్గిస్తూ ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేశారు. తొలగింపునకు గురైన వారు ఈనెల 30 లోగా తమ అభ్యంతరాలు తెలుపుతూ దరఖాస్తు చేసుకోవచ్చునని పేర్కొనగా, స్వల్ప సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారు.



## స్టార్టప్‌లే భారతదేశపు యువత సత్తాకు నిదర్శనం..!

దేశ యువత సామర్థ్యానికి, వారి సత్తాకు దేశంలోని స్టార్టప్ పర్యావరణ వ్యవస్థే ఒక గొప్ప ఉదాహరణ అని ప్రధానమంత్రి ( గ్రాతీఅఎవ వీఱఅఱర్‌వతీ) నరేంద్రమోదీ (ఛీఖతీవఅనతీఖ వీశీసఱ) అన్నారు. ఒకప్పుడు కేవలం పెద్ద నగరాలకే పరిమితమైన స్టార్టప్‌ల (శ్ఖతీబజూం) కథ ఇప్పుడు చిన్న పట్టణాలకు, నగరాలకు కూడా విస్తరించిందని ఆయన పేర్కొన్నారు. 20వ రోజ్‌గార్ మేళా సందర్భంగా శనివారం ఆయన వివిధ ప్రభుత్వ సంస్థలకు కొత్తగా ఎంపికైన యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల నుంచి 51,000 మందికిపైగా యువతకు నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. భారతదేశం నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా నిలిచిందన్నారు. గుర్తించబడిన స్టార్టప్‌లలో దాదాపు సగం టైర్-2, టైర్-3 నగరాల్లోనే ఉన్నాయని చెప్పారు. ఇది భారతదేశ నూతన ఆర్థికవ్యవస్థలో గ్రామాలు, పట్టణాలు, చిన్న నగరాల నుంచి వచ్చిన యువత కూడా స్టార్టప్‌ల స్థాపనలో కీలకపాత్ర పోషిస్తున్నారని చూపిస్తోందని వివరించారు. చిన్న పట్టణాలకు చెందిన యువత తమ సొంత ఆలోచనలతో కొత్త కంపెనీలను స్థాపిస్తూ తమతోపాటు ఇతర యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నారని ప్రధాని ప్రశంసించారు. ప్రభుత్వ రంగంతోపాటు ప్రైవేటు రంగంలోనూ ఉపాధి అవకాశాలను వేగంగా విస్తరించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టంచేశారు. ఈ లక్ష్యంతోనే సుమారు రూ.1 లక్ష కోట్లతో 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన'ను ప్రారంభించామని చెప్పారు. ఈ పథకం ద్వారా దాదాపు 2 కోట్ల మంది యువత తొలిసారిగా ఉద్యోగ రంగంలోకి ప్రవేశించే అవకాశం లభిస్తుందన్నారు. మొదటిసారి ఉద్యోగంలో చేరేవారికి రూ.15,000 వరకు ప్రోత్సాహకం అందించడంతోపాటు కొత్త ఉద్యోగాలను సృష్టించే యాజమాన్యాలకు కూడా ప్రోత్సాహకాలు ఉంటాయని మోదీ తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థలో భాగం కాబోతున్న నూతన ఉద్యోగులకు ప్రధాని కీలక సూచనలు చేశారు. మీరు మీ తల్లిదండ్రులు ఎదుర్కొన్న ఇబ్బందులు, కష్టాలు దేశంలోని ఏ పౌరుడూ ఎదుర్కోకుండా చూడటమే మీ లక్ష్యం కావాలని ప్రధాని అన్నారు. ప్రభుత్వ సేవలో చేరిన వెంటనే ఈ మిషన్‌ను మీరు చేపట్టాలని పిలుపునిచ్చారు. నిరంతరం నేర్చుకోవడం, కొత్త నైపుణ్యాలు, టెక్నాలజీని అందిపుచ్చుకోవడం చాలా ముఖ్యమని ప్రధాని అన్నారు. ఇందుకోసం 'మిషన్ కర్మయోగి' ని రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటికే 1.70 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు 'ఐ+గూ కర్మయోగి' ప్లాట్‌ఫామ్‌లో చేరారని, కొత్తగా చేరేవారి కోసం 'కర్మయోగి ప్రారంభ్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని సిద్ధం చేశామని వివరించారు. మీరు మిమ్మల్ని ఎంతగా మెరుగుపరుచుకుంటే, దేశ పౌరులకు అంత మెరుగైన సేవలు అందించగలరని ప్రధాని చెప్పారు.

# లైట్ తీస్కో!



(మొదటి పేజీ తరువాయి)

ఈ-కార్ రేస్‌పై ఏసీబీ విచారణ, విద్యుత్ కమిషన్.. ఇలా పలు విచారణలు చేపట్టింది. ఈ విచారణలన్నీ కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా మారాయన్నది బీఆర్ఎస్ వాదన. ఇప్పుడు కొత్తగా హడావిడి చేస్తున్న ఫాంహౌస్ భూములు, ఇతరాత్ర వ్యవహారాలు కూడా దాని కిందికే వస్తాయని అంటోంది. పైగా సీఎం రేవంత్ రెడ్డి ఆరోపణలకు సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా అంటూ సవాల్ విసురుతోంది బీఆర్ఎస్ అధిష్ఠానం. సీఎం ఆరోపణలు చేయగానే గులాబీ పార్టీ అంతే స్పీడుగా విచారణకు మేం భయపడేది లేదనీ స్పష్టం చేస్తోంది. అంతటితోఆగని కేసీఆర్, కేటీఆర్.. తన భూములపైనా, ధరణి వ్యవహారంపైనా సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు ప్రభుత్వం సిద్ధమా? అంటూ సీఎం రేవంత్‌రెడ్డికే సవాల్ విసిరారు. ప్రభుత్వం దగ్గర ఆధారాలుంటే బయటపెట్టాలని, సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ జరిపించాలని కేటీఆర్, హరీష్‌రావు డిమాండ్ చేస్తున్నారు. రేవంత్ రెడ్డి కుటుంబ ఆస్తులపైనా విచారణకు సిద్ధమా అంటూ రాజకీయంగా రేవంత్‌ను ఇరకాటంలో పెట్టారనే చర్చ జరుగుతోంది. రాజకీయ ఆరోపణలేనా? బీఆర్ఎస్ ఈ వ్యవహారాన్ని ఎందుకు లైట్‌గా తీసుకుంటోందన్న చర్చకు మరో కారణం కూడా ఉందంటున్నాయి గులాబీ వర్గాలు. గత కొంతకాలంగా బీఆర్ఎస్ నేతలు పదేపదే చెబుతున్న మాట ఒక్కటే విచారణలు కొత్త కాదని. కాళేశ్వరం కమిషన్, ఫోన్‌ట్యాపింగ్ సిట్ వ్యవహారం, ఈ-కార్ రేస్ ఏసీబీ కేసు, విద్యుత్ కమిషన్.. ఇలా గతంలో కూడా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన వ్యవహారాలపై విచారణలు జరిగాయి. కేసులు నమోదయ్యాయి. రాజకీయ ఆరోపణలు జరిగాయి. చివరికి విచారణలో తేలింది మాత్రం శూన్యం అని అంటోంది గులాబీ పార్టీ. ఇప్పుడు భూముల విచారణ అంశంలో కూడా భయపడాల్సిన అవసరం లేదన్న ధీమాతో గులాబీ పార్టీ ముందుకు వెళ్తోందట. ఇప్పటి వరకు తెలంగాణ రాజకీయాల్లో భూముల వ్యవహారం అంటే ధరణి, 22 ఏ ,అసైన్డ్ ల్యాండ్స్, ల్యాండ్ రికార్డ్స్ ఇలాంటి అంశాల చుట్టూనే తిరిగింది. కానీ ఇప్పుడు.. విచారణ కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్ గేటు దాకా వచ్చింది. ఈ వ్యవహారం ఎంత దూరం వెళ్తుందో.. ప్రభుత్వం నిజంగా కేసీఆర్ భూములు కబ్జా చేశారని తేలుస్తుందా? బీఆర్ఎస్ డిమాండ్ చేసినట్లు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిస్తుందా అన్నది ఆసక్తిగా మారింది. ఎర్రవల్లి భూముల అసలు రికార్డులు ఏం చెబుతాయి.. విచారణ మొదలైతే సీఎం ఆరోపణలకు బలం చేకూరుతుందా.. లేక.. బీఆర్ఎస్ చెబుతున్నట్టుగా ఆరోపణల్లో నిజం లేదన్న విషయం బయటపడుతుందా..? అన్నది చర్చనీయాంశంగా మారింది.




## 1 నుంచి ఆధార్ ఉంటేనే గ్యాస్

(మొదటి పేజీ తరువాయి)

తమ ధ్రువీకరణ పూర్తి చేశారు. మిగిలిన వారు డెలివరీ సమయంలో, డిస్ట్రిబ్యూటర్ షోరూమ్‌ల్లో లేదా ఇండియన్ ఆయిల్ వన్, హలో బీపీసీఎల్, హెచ్‌పీ పే యాప్‌ల ద్వారా ధ్రువీకరణ చేసుకోవచ్చు. ధ్రువీకరణ చేయని వారు సబ్సిడీ లేకుండా మార్కెట్ ధరకు ఎల్పీజీ గ్యాస్‌ను పొందాల్సి ఉంటుంది. నకిలీ, అనర్హ కనెక్షన్లను తొలగించడం, సబ్సిడీ సిలిండర్ల దుర్వినియోగాన్ని అరికట్టడమే ఈ చర్య లక్ష్యమని కేంద్రం స్పష్టం చేసింది. ప్రభుత్వం తొలుత జూన్ 30 లోగా బయోమెట్రిక్ ఆధార్ ధ్రువీకరణను పూర్తి చేయాలని వినియోగదారులను కోరింది. కానీ ఆ తర్వాత గడువును జూలై 31, ఆగస్టు 7, ఆగస్టు 15, ఆగస్టు 23, ఆగస్టు 31, సెప్టెంబర్ 7, చివరిగా ఈ నెల 14 వరకు పలుమార్లు పొడిగించిన విషయం తెలిసిందే.

## లక్ష డాలర్ల ఫీజు ఇంకో ఏడాది

(మొదటి పేజీ తరువాయి)

తగ్గాయని ట్రంప్ తాజా ఉత్తర్వుల్లో తెలిపారు. అమెరికా ఆర్థిక, భద్రతపరమైన ప్రయోజనాలను కాపాడేందుకు గత ఏడాది నాటి ఈ ఉత్తర్వులను పొడిగించడం అవసరమైందని స్పష్టం చేశారు. అమెరికన్ ఉద్యోగులు, పట్టభద్రుల ఉద్యోగ అవకాశాలకు, కంపెనీలు అత్యధిక నైపుణ్యం అవసరమైన విదేశీయులను మాత్రమే నియమించుకునేలా చేసేందుకు ఈ ఉత్తర్వులు ఉపయోగపడతాయని వివరించారు. హెచ్1 బీ వీసాల లబ్ధి అత్యధికంగా పొందుతున్నది భారతీయ టెకీలన్న విషయం తెలిసిందే. 2025లో ట్రంప్ హెచ్1బీ వీసా దరఖాస్తులకు లక్ష డాలర్ల ఫీజు వసూలు చేయాలని నిర్ణయించినప్పుడు కొన్ని న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యాయి. రెండు ఫెడరల్ కోర్టుల్లో కేసులు నమోదయ్యాయి. నాటి ఉత్తర్వుల కాలపరిమితి ఈ నెలతో ముగియనుండగా తాజా ఆదేశాలు వెలువడటం గమనార్హం. అయితే ఈ లక్ష డాలర్ల ఫీజు అనేది అమెరికాలో విద్యార్థి వీసాలపై ఉన్న వారికి, ప్రస్తుతం హెచ్1బీ వీసాపై ఉన్న వారి రెన్యువల్‌కూ వర్తించదు. ఈ వీసాదారుల వేతనాలు, పని నిబంధనలకు సంబంధించి కంపెనీ ఇప్పటికే సమర్పించిన లేబర్ కండిషన్ అప్లికేషన్ల సమాచారాన్ని 30 రోజుల్లో సమీక్షించాలని, అనంతరం స్పాన్సర్ చేసే సంస్థలపై మరిన్ని చర్యలు అవసరమా? లేదా? అన్నది నిర్ణయించాలని ట్రంప్ తన ఆదేశాల్లో పేర్కొన్నారు.

## జూరాల కింద ఎకరం ఎండినా వదిలిపెట్టం

(మొదటి పేజీ తరువాయి)

రావడం లేదన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది కదా.. అక్కడి ప్రాజెక్టుల్లో 150 టీఎంసీల నీరుంది.. అందులో 5 టీఎంసీలు వదిలితే జూరాల కింద 1.10 లక్షల ఎకరాలకు నీరు అందుతుందని చెబితే.. 'ఏమో సార్ అది పెద్దోళ్ల ముచ్చట' అని సీఈ బదులిచ్చారు. కర్ణాటకలోని ఆలమట్టి, నారాయణపూర్‌లలో నీరున్నా వాటిని ఇక్కడి రైతుల కోసం తీసుకొచ్చే ఆలోచన సీఎం రేవంత్‌రెడ్డికి లేదు. ప్రభుత్వం ప్రీమియం కట్టక రైతు బీమా ఆగిపోయింది. కాంగ్రెస్‌కి ఓటేస్తే రైతు బంధుకి రాంరాం, దళిత బంధుకి జైభీం అవుతుందని ఆనాడే కేసీఆర్ చెప్పారు... అన్నట్టే జరుగుతోంది. సీఎం సొంతూరు రైతులు విద్యుత్తు కోసం శ్రీశైలం హైవే ఎక్కే పరిస్థితి వస్తే ఉప ముఖ్యమంత్రి ఎల్‌నినో పరిస్థితితో కరెంట్ రావట్లేదని చెప్పడం హాస్యాస్పదం. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పనులు భారాస హయాంలోనే 90 శాతం పూర్తయ్యాయి. మిగతా పనులు పూర్తిచేస్తే కేసీఆర్‌కు పేరొస్తుందనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆలస్యం చేస్తోంది.

**ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి**

పార్టీ ఫిరాయించిన వారందరి సభ్యత్వం రద్దవుతుంది. దానం నాగేందర్ విషయంలో హైకోర్టు తీర్పు ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి సిగ్గుచేటు. ముఖ్యమంత్రికి, స్పీకర్‌కు న్యాయ వ్యవస్థపై ఏమాత్రం గౌరవం ఉన్నా మిగతా ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలు ఎదుర్కోవాలి. మా భూములపై సీఎం చేస్తున్న ఆరోపణల్లో పసలేదు. అధికారంలో ఉన్నది వారే.. నచ్చినట్లు చర్యలు తీసుకోవచ్చు" అని అన్నారు. అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జనార్దన్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, పార్టీ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధానికి మూల్యం చెల్లిస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ఉక్కిరిబిక్కి రవుతు న్నారన్నారు. 'ఒక్కసారి ఇరాన్ వీధుల్లోకి వెళ్లి చూడండి. ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏమిటో మీకు అర్థమవుతుంది. వారిప్పుడు మేల్కొన్నారు. హక్కుల కోసం పోరాడాలని తీర్మానించుకున్నారు' అని మహ్మదీ అన్నారు. 'నేటి ఇరాన్ యువతలో హక్కుల పట్ల అవగాహన ఉంది. ఈ విషయంలో వారికి స్పష్టత ఉంది. వారే మాకు ఆశ, శ్వాస'అని ఆమె పేర్కొన్నారు. తీవ్ర అనారోగ్యానికి గురైన నర్గీస్ మహ్మదీని ఇరాన్ ప్రభుత్వం జైలు నుంచి తాత్కాలికంగా విడుదల చేసింది. శుక్రవారం ఆమె అసోసియేటెడ్ ప్రెస్‌కు ఇచ్చిన వర్చువల్ ఇంటర్వ్యూలో తన నిర్బంధానికి సంబంధించిన వివిధ అంశాలను ఆమె వివరించారు. బాల్యంతోపాటు జైలులో ఉన్న సమయంలో తనకు ఎదురైన అనుభవాల గురించి రాసిన 'ఏ ఉమన్ నెవర్ స్టాప్స్ ఫైటింగ్' పుస్తకం ఫ్రెంచి, జర్మన్, తదితర 9 భాషల్లో ఈ నెలలో విడుదల కానుంది. ఇంగ్లిష్, పార్సీ ఎడిషన్లు వచ్చే ఏడాది విడుదల చేయనున్నారు.

అమెరికాతో కొనసాగుతున్న యుద్ధం, ముదిరిన ఆర్థిక సంక్షోభం కారణంగా ఇరాన్ ప్రజలు పలు రకాలుగా కష్టాలను ఎదుర్కొంటున్నారని, భారీ మూల్యం చెల్లిస్తున్నారని మహ్మదీ పేర్కొన్నారు. తమ పాలకులపై ఇరాన్ వాసుల్లో నిశ్శబ్దంగా తీవ్ర వ్యతిరేకత పెరుగుతోందంటూ ఆమె ఇస్లాం డ్రెస్ కోడ్‌ను ఉల్లంఘించిన కారణంగా 22 ఏళ్ల మహ్సా అమీనిని అధికారులు నిర్బంధించడం, అనంతరం ఆమె ఆస్పత్రిలో చనిపోవడంతో మొదలైన అల్లర్లు దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో కొనసాగిన విషయాన్ని ప్రస్తావించారు. అమీనిని స్మరించుకుంటూ ఈ పుస్తకాన్ని విడుదల చేస్తున్నామన్నారు. హక్కుల కోసం పోరాడుతున్న నర్గీస్ మహ్మదీకి ఇరాన్ ప్రభుత్వం వివిధ ఆరోపణలు మోపి మొత్తం 44 ఏళ్ల జైలు శిక్షలు విధించిన సంగతి తెలిసిందే.

## ఆకర్షణీయ రంగుల్లో యూనిఫాం ఇద్దాం

(మొదటి పేజీ తరువాయి)

గ్లాసులు, కార్పెట్లు, దుప్పట్లు, టవళ్ల పంపిణీ పూర్తయినట్లు అధికారులు వివరించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. వచ్చే విద్యా సంవత్సరం(2027-28) పాఠశాలలు తెరిచిన రోజే యూనిఫాం, ఇతర సామగ్రిని విద్యార్థులకు అందేలా ఇప్పటి నుంచి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, సీఎం ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, సీఎం ఓఎస్‌డీ వేముల శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు సబ్యసాచి ఘోష్, బాల మాయాదేవి, అహ్మద్ నదీమ్, దివ్యాదేవరాజన్, నవీన్ నికోలస్, శ్రుతి ఓజా, సైదులు, సంతోష్, సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ పట్టణ ప్రజలకు లో-వోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

- రూ.30 లక్షలతో నాలుగు డీటీఆర్‌ల ఏర్పాటు...

**( కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) సెప్టెంబర్ 19.**



రాయికల్ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న లో-వోల్టేజీ సమస్య పరిష్కారానికి రూ.30 లక్షల వ్యయంతో నాలుగు డీటీఆర్‌లు (డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు) ఏర్పాటు చేయడం జరిగిందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా అర్హత కలిగిన కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. రాయికల్ మండలంలో గృహజ్యోతి పథకం అమలుకు సుమారు రూ.11.70 కోట్ల వరకు నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్ కనెక్షన్ కోసం అవసరమైన డీడీ చెల్లించిన వారికి విద్యుత్ లైన్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

**విద్యుత్ డిమాండ్ పెరిగినా సరఫరాకు చర్యలు**

ఈ వర్షాకాలంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిందని, రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పీక్ స్థాయికి చేరినప్పటికీ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులకు అవసరమైన విద్యుత్ అందించేందుకు 14 రూపాయలకు యూనిట్ చొప్పున ప్రభుత్వం విద్యుత్‌ను కొనుగోలు చేస్తోందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఉచిత విద్యుత్‌తో పాటు రుణమాఫీ, రైతుభరోసా తదితర కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.

**మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం**

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలకు ఆర్థికంగా ఎంతో ప్రయోజనం కలుగుతోందన్నారు. 2026 సెప్టెంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం, మహిళల ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రూ.12,385 కోట్ల మేర ప్రయాణ ఖర్చు ఆదా అయిందని తెలిపింది అన్నారు.

రాయికల్ పట్టణ, మండల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. మైతాపూర్--రామాజీపేట బ్రిడ్జి పనులు పూర్తి చేశామని, మిగిలిన అప్రోచ్ రోడ్డు పనులను కూడా పూర్తి చేస్తామని చెప్పారు.

గతంలో సీనియర్ నాయకులు రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో పూర్తి కాలేని బ్రిడ్జి పనులను పూర్తి చేస్తామని అన్నారు . బోర్నపల్లి బ్రిడ్జికి నిధులు తానే కేటాయించానని చెప్పుకునే సీనియర్ నాయకులు బోర్నపల్లి--రేచపల్లి--తాట్లవాయి ప్రాంతాలకు సంబంధించిన ఫారెస్ట్ క్లియరెన్స్ ఎందుకు ఇప్పించలేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. గతంలో మంజూరైన అభివృద్ధి పనులను పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు ఇప్పించేలా చర్యలు తీసుకుంటున్నామని, దీంతో కొత్త అభివృద్ధి పనులను కూడా ప్రారంభించేందుకు అవకాశం ఏర్పడుతోందన్నారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా రాయికల్ పట్టణ, మండల అభివృద్ధి మాత్రం ఆగదని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ రాయికల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా ముందుకు సాగుతామని తెలిపారు. రాజకీయాలు ఎన్నికల వరకే అని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు సర్పంచులు రాయికల్ పట్టణ మండల నాయకులు విద్యుత్ అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

**(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) సెప్టెంబర్ 19**




గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో, సురక్షితంగా నిర్వహించాలని తాండూర్ పోలీసులు ప్రజలకు సూచించారు. నిమజ్జనానికి ముందస్తు అనుమతులు తీసుకుని, పోలీసులు సూచించిన మార్గం, సమయం, నిమజ్జన స్థలాన్నే వినియోగించాలని కోరారు. ఊరేగింపులో డీజేలు, అధిక శబ్దాలు, బాణసంచా, ఆయుధాల వినియోగం నిషేధమని తెలిపారు. మద్యం, మత్తు పదార్థాలు సేవించి ఊరేగింపులో పాల్గొనవద్దని, వాహనాలు నడపవద్దని సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాలను క్రమబద్ధంగా పార్కింగ్ చేయాలని, అంబులెన్స్, ఫైర్ సర్వీస్, పోలీసు వాహనాలకు మార్గం కల్పించాలని కోరారు. మత సామరస్యాన్ని కాపాడుతూ రెచ్చగొట్టే నినాదాలు, పాటలు, ప్రసంగాలకు దూరంగా ఉండాలని సూచించారు. నిమజ్జనం సమయంలో ఎవరూ నీటిలోకి వెళ్లవద్దని, చిన్నారులను నీటి ప్రాంతాలకు దూరంగా ఉంచాలని తెలిపారు. గణేష్ కమిటీలు వాలంటీర్లను ఏర్పాటు చేసి జనసందోహాన్ని క్రమబద్ధీకరించాలని కోరారు. నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్ఐ ప్రసాద్‌రావు విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో 100కు ఫోన్ చేయాలని సూచించారు.



# ఆరోగ్యకరమైన జీవనశైలితో మహిళల ఆరోగ్య పరిరక్షణ

విద్యార్థినులకు PMOSపై అవగాహన కల్పించిన వైద్య నిపుణులు

**(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు కరీంనగర్) సెప్టెంబర్ 19**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), కరీంనగర్‌లో హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో వివో లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ సహకారంతో శనివారం ్రామీూా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 9వఖీవతీఅశ్రీ‌ఛ్ఎ మెడికల్ డైరెక్టర్ డా. నయని ఎంజమూరి విద్యార్థినులకు ్రామీూాకు సంబంధించిన కారణాలు, నివారణ, నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా. నయని మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, యోగా, ఒత్తిడి నియంత్రణతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం ఎంతో ముఖ్యమని వివరించారు. ఆరోగ్యకరమైన అలవాట్లను చిన్న వయస్సు నుంచే దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని విద్యార్థినులకు సూచించారు. కార్యక్రమంలో సుమారు 100 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థినులు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డా. అఫ్సరీ ఉస్మాని, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా. జి. శ్రీనివాస్, మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త డా. బి. రజనీ, ్రూూజ సమన్వయకర్త డా. ఎం. కల్పన, హెల్త్ క్లబ్ సమన్వయకర్త డా. నాజియా రహమాన్, హెల్త్ క్లబ్ సభ్యులు స్వరూప రాణి, జె. అనిత, వాణి, ఎం. కల్పన తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంతో పాటు విద్యార్థినుల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించేందుకు చేసిన కృషికి గుర్తింపుగా వివో లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), కరీంనగర్‌కు, అలాగే హెల్త్ క్లబ్ సమన్వయకర్త డా. నాజియా రహమాన్‌కు ప్రశంసా పత్రాలను అందజేశారు. నివారణాత్మక ఆరోగ్య సంరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి, యువతుల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడం వంటి అంశాలపై కార్యక్రమం ద్వారా సందేశాన్ని అందించారు. విద్యార్థినుల ఆరోగ్యం, శ్రేయస్సు, సమగ్ర అభివృద్ధి పట్ల కళాశాల తన నిబద్ధతను కొనసాగిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## పరిశుభ్రత.. పౌష్టికాహారం.. ఆరోగ్యానికి ఆధారం

రాజీవ్‌నగర్‌లో పోషణ మాస కార్యక్రమం

**(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజాతీర్పు--తాండూర్ మండలం రిపోర్టర్) సెప్టెంబర్ 19**



తాండూర్: మండలంలోని రాజీవ్‌నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషణ మాస కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, సర్పంచ్ మామిడాల లలిత, ఉపసర్పంచ్ కపర్తి సుభాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణులు పరిశుభ్రత పాటిస్తూ పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. సమతుల్య ఆహారంతో చిన్నారుల ఎదుగుదల, గర్భిణుల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. అనంతరం చేతులు శుభ్రంగా కడుక్కునే విధానాన్ని చిన్నారులు, గర్భిణులకు ప్రదర్శన ద్వారా వివరించారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అమన్ జిత్ సింగ్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) సెప్టెంబర్ 19**



కరీంనగర్ పట్టణంలోని సిక్కు వాడికి చెందిన కాంగ్రెస్ నాయకులు అమన్ జిత్ సింగ్ ను జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ చొప్పదండి ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం శనివారం నగరంలోని రేకుర్తి క్యాంపు కార్యాలయంలో నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ సామాజిక న్యాయానికి, అన్ని మతాలకు, అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే సిక్కు మైనార్టీకి చెందిన అమన్ జిత్ సింగ్ కు ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, సిక్కు మైనార్టీల హక్కులపై పోరాటం, వారి సమస్యల పరిష్కారం కోసం అమన్ జిత్ సింగ్ వారధిగా పని చేస్తారని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సిక్కు మైనార్టీ ప్రజలతో పాటు అన్ని వర్గాలకు విస్తృతంగా తీసుకెళ్లాలని ఆదేశించారు. తన నియామకం పట్ల అమన్ జిత్ సింగ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం , జిల్లా మంత్రులకు, కాంగ్రెస్ ముఖ్య నేతలకు, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.అమన్ జిత్ సింగ్ నియామకం పట్ల కరీంనగర్ సిక్కు సమాజం, మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాలి

ప్రధాని మోదీకి లేఖ రాసిన మాజీ ఎంపీ గొట్టె భూపతి

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) సెప్టెంబర్ 19**



పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ ఎంపీ గొట్టె భూపతి ప్రధానమంత్రి నరేంద్రమోడీకి లేఖ రాశారు. పెద్దపల్లి ప్రాంతంలో సింగరేణి కాలరీస్,ఎన్టీపిసి,ఎరువుల కర్మాగారంతో పాటు ఎన్నో భారీ పరిశ్రమలు నెలకొని ఉన్న విషయాన్ని ఆయన తన లేఖలో ప్రస్తావించారు. వీటితోపాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమలలో తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా దేశం నలుమూలల నుంచి ఎంతో మంది ఉద్యోగ, ఉపాధి నిమిత్తం ఈ ప్రాంతానికి వచ్చి స్థిరపడ్డారని మాజీ ఎంపీ భూపతి ప్రధానికి రాసిన లేఖలో వివరించారు. అనేక పరిశ్రమలకు నిలయంగా మారిన ఈ ప్రాంతంలో దశాబ్దాల నుంచి స్థిర నివాసం ఏర్పరుచుకుని జీవనం సాగిస్తున్న వారు కూడా ఉన్నారని ఉదాహరణలతో పేర్కొన్నారు. ఉద్యోగులు, కార్మికుల పిల్లలు ప్రైవేటు కాలేజీలు, విద్యా సంస్థల్లో చేరడానికి చాలా సమస్యలున్నాయని, అందులో ప్రధానమైనది ఆర్థిక సమస్య అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కార్మిక కుటుంబాల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతంలో సెంట్రల్ వర్సిటీని ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలోని పరిశ్రమలు, సంస్థలతోపాటు ప్రైవేటు పరిశ్రమలు, సంస్థల్లో వేలాది మంది ఉద్యోగులు పనిచేస్తూ ఉపాధి పొందుతున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. వీరందరినీ దృష్టిలో పెట్టుకుని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాలని ఆయన ప్రధానిని కోరారు.ఈ విషయంపై దృష్టి సారించి, పారిశ్రామిక పట్టణంగా గుర్తింపు పొందిన పెద్దపల్లి లేదా గోదావరిఖని ప్రాంతాల్లో సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీ గొట్టె భూపతి ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షుడిగా నూకల రంగారావు

**(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సెప్టెంబర్ 19 (ప్రజా తీర్పు)**



పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షుడిగా నూకల రంగారావు నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, మొదటి నుంచి పార్టీకి విధేయుడిగా కొనసాగుతున్న రంగారావుకు మరోసారి పట్టణ అధ్యక్షుడి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా నూకల రంగారావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా తనకు కన్నతల్లిలాంటి పార్టీ అని అన్నారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న తాను చివరి వరకు పార్టీలోనే ఉంటానని తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నానని, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్వంచ పట్టణంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయించి అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసలు అందుకున్నానని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రలోనూ కీలకంగా పనిచేశానని, ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలకు పెద్ద సంఖ్యలో ప్రజలను సమీకరించేందుకు తనవంతు కృషి చేశానని తెలిపారు. ఇటీవల జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ విజయానికి తనవంతు పాత్ర పోషించానని అన్నారు. పదవి ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీకి సాధారణ కార్యకర్తగా పనిచేస్తానని రంగారావు తెలిపారు. తనపై నమ్మకంతో రెండోసారి బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజల్లోకి పార్టీని మరింతగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నూకల రంగారావు పేర్కొన్నారు.



# ఆదర్శ్ నగర్ గణనాథ మండపం వద్ద సేవా సంకల్ప్ అభియాన్...

**శేరిలింగంపల్లి, సెప్టెంబరు 19 ప్రజా తీర్పు**

చింతకింది గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో 1000 మందికి అన్న ప్రసాద వితరణ. శేరిలింగంపల్లి ఆదర్శ నగర్ యూత్ అసోసియేషన్ గణనాథ మండపం వద్ద బిజెపి రాష్ట్ర నాయకుడు చింతకింది గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించి, వెయ్యి మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నందకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన పుట్టిన రోజు సెప్టెంబర్ 17 మొదలు అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా సేవా సంకల్ప్ అభియాన్ పేరిట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగా చింతకింది గోవర్ధన్ గౌడ్ వినాయక నవరాత్రి ఉత్సవాలలో ఐదు గణనాథ మండపాల వద్ద అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించాలని సంకల్పించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఇది ఆదర్శంగా తీసుకుని బిజెపి నాయకులు, మోడీ అభిమానులు వాడవాడలా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం చింతకింది గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ.. దేశ ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రధాని నరేంద్ర మోడీ పేరిట అన్న ప్రసాద వితరణ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. ఆదర్శ నగర్ కాలనీ యూత్, లింగంపల్లి రేయిన్ ట్రీ కమ్యూనిటీ, గోపి నగర్ బజరంగ్ యూత్, ప్రశాంత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం గణనాథ మండపాల వద్ద దాదాపు 6 వెల మందికి పైగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాఘవేంద్రరావు, నాగేశ్వరరావు, రంగా గౌడ్, బెజగం కేశవులు, పుట్ట వినయకుమార్ గౌడ్, గోపాల్ యాదవ్, శ్రీనివాస్ నాయి, రవీందర్ రెడ్డి, అల్లూరయ్య, శ్రీనివాసరావు, అరుణ్ గౌడ్, డాకయ్య గౌడ్, కృష్ణ, శ్రీకాంత్ గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో సీఎంఆర్ఎఫ్ చేయూత.. ఇద్దరు లబ్ధిదారులకు రూ.1.12 లక్షల సాయం

**(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) సెప్టెంబర్ 19**

కష్టకాలంలో పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తుందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్‌రావు అన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు తాండూర్ మండలం అచలాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.అచలాపూర్‌కు చెందిన దాగం కృష్ణవేణికి రూ.52 వేల చెక్కు, రావుల విష్ణువర్ధన్ (రామచందర్ కుమారుడు)కు రూ.60 వేల చెక్కును అందించారు. మొత్తం రూ.1.12 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు బండి పోశం, వార్డు సభ్యుడు దాగం పోచయ్య, అక్కపెల్లి రజిత, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మారిశెట్టి శ్రీనివాస్, వరిమడ్ల తిరుపతి, పుప్పాల రమేష్, దుర్గం తిరుపతి, బూత్ కమిటీ సభ్యుడు అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.





## ఇసుక ట్రాక్టర్ ల వేగానికి కళ్లెం పడేనా?

- బస్సుకు త్రుటిలో తప్పిన ప్రమాదం

**(బుగ్గ కృష్ణమూర్తి శర్మ, ప్రజా తీర్పు, ఎల్లారెడ్డిపేట) సెప్టెంబర్ 19**

ఇసుక ట్రాక్టర్లవేగంతో ఏ క్షణాన ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. సిరిసిల్ల నుండి కామారెడ్డి వెళ్లే రహదారి వైపు ఇసుక ట్రాక్టర్ల మూలంగా ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఎల్లారెడ్డిపేట మండలం పదిర - హరిదాస్ నగర్ గ్రామాల మధ్య గల పెద్దమ్మ గుడి వద్ద కామారెడ్డి నుండి సిరిసిల్ల వైపునకు వెళ్తున్న ఆర్టీసీ బస్సుకు అడ్డుగా ఇసుక ట్రాక్టర్ రావడంతో ఒక్కసారిగా బస్సు డ్రైవర్ అప్రమత్తమే బ్రేకులు వేయడంతో ప్రమాదం తప్పింది ప్రమాదం తప్పడంతో బస్సులో ఉన్న ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామంలో గల ఇసుక రీచ్ నుండి ఇసుక తీసుకోవడానికి మండల తహసిల్దార్ కార్యాలయం నుండి శనివారం ఇసుక ట్రాక్టర్ యజమానులు అనుమతులు తీసుకున్నారు. ఇసుక ట్రిప్పులు ఎక్కువగా నడిపించుకోవాలని ఉద్దేశంతో ఓ ట్రాక్టర్ అతివేగంగా వెళ్తూ ఇసుక రీచ్ ఉన్న పదిర - హరిదాస్ నగర్ గ్రామాల మధ్య గల పెద్దమ్మ గుడి వైపు ఒక్కసారిగా బస్సును ఓవర్ టెక్ చేసి సడన్ గా బస్సుకు అడ్డుగా ఇసుక ట్రాక్టర్ వచ్చి కుడివైపు గల ఇసుక రీచ్ వైపు ట్రాక్టర్ మళ్ళించడంతో ఇది గమనించిన బస్సు డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో పెను ప్రమాదం తప్పడంతో బస్సులో ఉన్న ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక ట్రాక్టర్ల వేగానికి కళ్లెం వేయాలని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



## బి ఆర్ పి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బుర్రి సాగర్ కు మాతృ వియోగం

- పుష్ప పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**నర్సంపేట సెప్టెంబర్ 19 ప్రజా తీర్పు ప్రతినిధి కృష్ణ**

వరంగల్ జిల్లా నర్సంపేట మండలం నాగూర్లపల్లె గ్రామంలో బహుజన రాజ్యాధికార పార్టీ(బి ఆర్ పి) రాష్ట్ర అధ్యక్షులు బుర్రి సాగర్ మాతృమూర్తి బుర్రి పుష్ప అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామున మృతి చెందగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ బుర్రి పుష్ప పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ పి పార్టీ రాష్ట్ర నాయకులు తనుగుల శ్రీకాంత్, బహుజన నాయకులు ఒంటరి రాములు, ఈదుల కృష్ణ, తనుగుల అంబేద్కర్, బుర్రి సునీల్, జినుకల యాకయ్య ముదిరాజ్ లతో పాటు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సమాజంలో అసమానతలు తొలగాలంటే మహిళలే ముందుండాలి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సెప్టెంబర్ 19 (ప్రజా తీర్పు )**

కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రంలో జరిగిన మహాజన మహిళ, మాదిగ మహిళా సమైక్య ముఖ్య కార్యకర్తల సమావేశంలో కొత్తగూడెం పట్టణం, లక్ష్మీదేవిపల్లి మండలాలకు నూతన మహిళా కమిటీలను ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాదిగ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు బొప్పి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగి సమానత్వం రావాలంటే మహిళలు ముందుండి పోరాటం చేయాలని అన్నారు. సమ సమాజ నిర్మాణం కోసం ప్రతి మహిళ ఉద్యమంలో భాగస్వామి కావాలని, పోరాటానికి నాయకత్వం వహించే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీల్లో కొత్తగూడెం పట్టణ మహాజన మహిళా మండలి అధ్యక్షురాలిగా డి.భాగ్యలక్ష్మి, పట్టణ అధికార ప్రతినిధిగా కర్లపూడి జ్యోతి, ప్రధాన కార్యదర్శిగా కాపరబోయిన లక్ష్మిని ఎన్నుకున్నారు. లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షురాలిగా మేడి రమాదేవి మాదిగను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాదిగ మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి చికాకు ధనలక్ష్మి, భారతి, సంధ్య పాల్గొన్నారు.

## గచ్చిబౌలిలో అక్రమ భవనం కూల్చివేత

**శేరిలింగంపల్లి, పెప్టెంబరు 19 (ప్రజాతీర్పు)**




గచ్చిబౌలి గోపన్‌పల్లిలో 50 గజాల స్థలంలో అక్రమం ఓగా నిర్మించి పక్కకు ఒరిగిన నాలుగం తస్తుల భవనాన్ని జీహెచ్ ఎంసీ అధికారులు శనివారం కూల్చి వేస్తున్నారు. శుక్రవారం ఉదయం భవనం ఒరిగి పోవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదాన్ని గుర్తించిన జీహెచ్ఎంసీ వెంటనే స్పందించి చుట్టుపక్కల ఇళ్లను ఖాళీ చేయించి, వోల్వో లాంగ్ బూమ్ క్రేన్ తో కూల్చివేత పనులు చేపట్టింది.ప్రస్తుతం కూల్చివేత పనులు కొనసాగుతున్నాయి.

# పెన్షన్‌కు అర్హులైన అందరికీ పెన్షన్ మంజూరు చేయాలి

- వృద్ధులకు పెన్షన్ ఎగ్గొట్టే ప్రయత్నాన్ని ప్రభుత్వం వెంటనే మానుకోవాలి.
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అన్ని పెన్షన్ దారులకు డబ్బులు పెంచి వెంటనే అందించాలి.
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి పెన్షన్ దారునికి బకాయి పడ్డ రూ. 66,000 వెంటనే అందించాలి.



**నర్సంపేట సెప్టెంబర్ 19 ప్రజా తీర్పు ప్రతినిధి**

నియోజకవర్గ వ్యాప్తంగా ధరఖాస్తు చేసుకున్న 21 వేల మంది లబ్ధిదారులకు ఎలాంటి షరతులు లేకుండా పెన్షన్ ను భేషరతుగా అందించాలి. గతంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇంట్లో ఉన్న వృద్ధ దంపతులకు సైతం దరఖాస్తు తీసుకొని వారికి పెన్షన్లు అందించాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగస్తుల కుటుంబాలకు సైతం పెన్షన్ను అందించాలి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డి.ఆర్.డి. ఏ ప్రాజెక్టు డైరెక్టర్.వరంగల్. కి వినతిపత్రం అందించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వినతి పత్రం అందించిన అనంతరం నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఖానాపురం ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య మాట్లాడుతూ... -నర్సంపేట నియోజకవర్గం వ్యాప్తంగా వృద్ధులకు పెన్షన్లు అందించాలని , ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. లి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గంలో వేలాది మందికి ఆసరా పెన్షన్లు ఇప్పించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆసరా పెన్షన్ ను రూ.4000 కు, వికలాంగుల పెన్షన్ ను రూ.6000 కు పెంచుతామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా నేటికీ అమలు చేయలేదని విమర్శించారు. నియోజకవర్గ వ్యాప్తంగా వృద్ధుల పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పరిశీలించకుండా పక్కకు పెట్టడం చాలా దారుణమని వారిని మోసం చేయడమేనని అన్నారు. వెంటనే పెన్షన్ దరఖాస్తులను పరిశీలించి, వృద్ధులకు ఒంటరి మహిళలకు చేనేత కార్మికులకు రూ. 2000 నుండి రూ.4000 వికలాంగులకు 4000 రూ.6000 పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వృద్ధుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామసహాయం ఉపేందర్ రెడ్డి,ఖానాపురం సర్పంచ్ దాసరి రమేష్ ఖానాపురం మండల పార్టీ నాయకులు వల్లెపు శ్రీనివాస్, పులిగిల్ల యాదగిరి, బుస అశోక్, ఆబోతు అశోక్ యాదవ్, బంధారపు శ్రీనివాస్ గౌడ్, నోముల నరేష్, రాపాక సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## జగన్ మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

**బిఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి)సెప్టెంబర్ 19 :**

ఇటీవలే ఆర్థిక ఇబ్బందులతో బలవన్మరణం చెందిన జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండలం గుల్లకోట గ్రామ వాస్తవ్యులు బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు సింహాచలం జగన్ కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ జడ్పీ ఛైర్‌పర్సన్ దావ వసంత సురేష్ శనివారం పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జగన్ ఆత్మహత్యకు పాల్పడి మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి, విచారానికి గురిచేసిందని, జగన్ మృతి పార్టీకి తీరని లోటని విద్యాసాగర్ రావు పేర్కొన్నారు.?బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా ఆర్థిక సాయాన్ని అందజేశారు.?ఈ కార్యక్రమంలో వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, గుల్లకోట మాజీ సర్పంచ్ పొన్నం స్వరూప-తిరుపతి, సీనియర్ నాయకులు కల్వాల గంగాధర్ రావు, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ రియాజ్, ఉద్యమకారులు, సీనియర్ పార్టీ నాయకులు పడిదం నారాయణ, చుంచు మల్లేశం, పడిదం వెంకటేష్, రామగిరి మల్లేష్, దుర్గం కృష్ణ, అరెల్లి బాబా రాజు, భూసారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఇన్చార్జిగా నియామక పత్రం అందుకున్నబానోత్ శ్రీనివాస్ నాయక్

**(మొక్క ఉపేందర్, ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) సెప్టెంబర్ 19:**



శుక్రవారం జరిగిన సోషల్ జస్టిస్ పార్టీ కార్యక్రమంలో పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తల చేరిక, బానోత్ శ్రీనివాస్ నాయక్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఇన్చార్జిగా నియామక పత్రం అందజేయడం జరిగింది. పార్టీ అధ్యక్షులు చామకూర రాజు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్.కెవి గౌడ్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏర్పుల బాలస్వామి నియామక పత్రం అందజేసి, పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు సైదులు యాదవ్ ఫోక్స్ పర్సన్ వేణు గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై బిఆర్ఎస్ కౌన్సిలర్లు

- రాజకీయాలు చేయడం సిగ్గుచేటు
- డ్రైనేజీ పనులు జరుగుతుంటే రోడ్లపై నీరు
- నిలిచిందని రాజకీయం చేయడం బాధ్యతారాహిత్యం:
- వైస్ చైర్మన్ గంధం నరేందర్

**నర్సంపేట సెప్టెంబర్ 19 ప్రజా తీర్పు ప్రతినిధి కృష్ణ**



నర్సంపేట బస్టాండ్ ప్రాంతంలో జరుగుతున్న డ్రైనేజీ పనులపై బీఆర్ఎస్ కౌన్సిలర్లు చేస్తున్న విమర్శలపై మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ తీవ్రంగా స్పందించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు డ్రైనేజీ పనులు జరుగుతున్న సమయంలో, వాటిని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. కండువాలు వేసుకుని రోడ్లపైకి వచ్చి రోడ్డు పక్కనే డ్రైనేజీ పనులు జరుగుతుండగా నీరు రోడ్డుపై నిలిచిందని చూపిస్తూ రాజకీయాలు చేయడం ఏమాత్రం ప్రజాహితం కాదు. పనులు జరుగుతున్నప్పుడు తాత్కాలికంగా నీరు నిలవడం, మట్టి పేరుకుపోవడం సహజం. ఆ సమయంలో ప్రజలకు ఇబ్బంది ఉంటే అధికారులకు చెప్పి పరిష్కరించాల్సింది పోయి, దానిని రాజకీయ కార్యక్రమంగా మార్చడం బాధ్యతారాహిత్యం" అని మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్ అన్నారు. డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు పనులు చేపడుతుంటే, పనులు పూర్తికాకముందే విమర్శలు చేయడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. పని పూర్తయిన తర్వాత నాణ్యతపై మాట్లాడాలని, లోపాలు ఉంటే ఆధారాలతో అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సుమారు రూ.10 లక్షల పనులను అధికార పార్టీ నాయకులు దక్కించుకున్నారని ఆరోపిస్తున్న బీఆర్ఎస్ కౌన్సిలర్లు టెండర్ పత్రాలు, పనుల ఉత్తర్వులు, కాంట్రాక్టర్ వివరాలు, అధికారిక రికార్డులను ప్రజల ముందు ఉంచి తమ ఆరోపణలను నిరూపించాలని నరేందర్ డిమాండ్ చేశారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం ద్వారా ప్రజల్లో అపోహలు సృష్టించవద్దన్నారు. కండువాలు వేసుకుని ఫొటోలు దిగడం సులువు.. కానీ ప్రజల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం ముఖ్యం. రోడ్డు పక్కన డ్రైనేజీ పనులు జరుగుతుంటే నీరు రోడ్డుపై నిలిచిందని రాజకీయాలు చేయడం కాదు.. సిగ్గు మాలిన చర్య అని అన్నారు. ప్రజలకు ఎవరు పని చేస్తున్నారు, ఎవరు రాజకీయాలు చేస్తున్నారో అన్నీ తెలుసు అని మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. వర్షాలు కురుస్తున్న సందర్భంగా పట్టణ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ, డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేసి రహదారిపై పేరుకుపోయిన మట్టి, మురుగును తొలగించాలనే ఉద్దేశ్యంతో పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రజా ఆరాధనతో జరుగుతున్న పనులు నాణ్యతగా, పారదర్శకంగా పూర్తవ్వాలన్నదే మున్సిపాలిటీ లక్ష్యమని, ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని సరిచేయడానికి సిద్ధంగా ఉన్నామని మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను రాజకీయ ప్రచారానికి ఉపయోగించకుండా, వాటి పరిష్కారానికి అందరూ సహకరించాలని కోరారు.

# నిరుపేద సమ్మక్క కుటుంబానికి సాయం అందించిన పిఆర్ ముదిరాజ్ సేవాసమితి

- వరంగల్ జిల్లా బాధ్యులు తాళ్ళ రవీందర్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్

**నర్సంపేట సెప్టెంబర్ 19 ప్రజా తీర్పు ప్రతినిధి కృష్ణ**




నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం మహ్మదాపురం గ్రామంలో ఇటీవల కాలంలో అనారోగ్య రీత్యా మంద సమ్మక్క ముదిరాజ్ పరమపదించారు.

కడు పేదరికంలో ఉన్న సమ్మక్క కుటుంబ ఆర్థిక స్థితిగతులను చూసి ముదిరాజ్ సేవా సమితి నర్సంపేట డివిజన్ బాధ్యులు ముద్రబోయిన రమేష్ ముదిరాజ్ సూచన మేరకు పీఆర్ ముదిరాజ్ సేవా సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పెసరు రాజన్న ముదిరాజ్, రాష్ట్ర నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్ ల సహకారం దాతల సహకారంతో వరంగల్ జిల్లా బాధ్యులు తాళ్ళ రవీందర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఓరుగంటి తిరుపతి ముదిరాజ్ లు స్థానిక గ్రామ ముదిరాజ్ కుల పెద్దలు రెడ్డి స్వామి ముదిరాజ్, మంద బిక్షపతి ముదిరాజ్ ల సమక్షంలో బాధిత కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తాళ్ళ రవీందర్ మాట్లాడుతూ ప్రతి ముదిరాజ్ బిడ్డలు విద్యా , ఉద్యోగ పరంగా ఆర్థికంగా సామాజికంగా ఎదిగి దానం చేసే స్థాయికి ముదిరాజ్ లు ఎదగాలని సూచించారు. ముదిరాజ్ కుల బాంధవులు ఐకమత్యం ద్వారానే బీసీ ఏ రిజర్వేషన్ సాధ్యమవుతుందని అన్నారు. రాజకీయ నాయకుల చుట్టూ తిరగడం వల్ల మన బతుకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న మాదిరిగానే ఉంటుందని అన్నారు. ముదిరాజ్ లు అంతా ఒక్కటై ముదిరాజ్ జాక్ గా ఏర్పడి మన సమస్యల్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి మన హక్కులను సాధించుకోవాలని అన్నారు. రిజర్వేషన్ మార్పు కోసం ముదిరాజు ల హక్కులకై పోరాడే జాతి బిడ్డలకు పిఆర్ ముదిరాజ్ సేవా సమితి సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ముదిరాజ్ సేవా సమితి జిల్లా బాధ్యులు తాళ్ల రవీందర్, డివిజన్ బాధ్యులు ముద్ర బోయిన రమేష్, సీనియర్ నాయకులు ఓరుగంటి తిరుపతి, గ్రామ ముదిరాజ్ కుల పెద్దలు రెడ్డి స్వామి, మంద బిక్షపతి, మాజీ ఉపసర్పంచ్ నేదురు రాజేందర్, వార్డు సభ్యులు ముద్రబోయిన రామ్ రాజ్, రెడ్డి అశోక్ ముదిరాజ్, యువత నాయకులు నేదురు నవీన్, దండు శ్రీకాంత్, దండు చిరంజీవి ముదిరాజ్, మంద రాజు, మోటం సంజీవ, నేదురు ఎల్లక్క, మోటం శారద ముదిరాజ్ మంద బక్కయ్య ముదిరాజ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మున్సిపల్‌లో పాలన పక్కదారి..

- రచ్చకెక్కిన కౌన్సిలర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్ వ్యవహారం!
- బాధ్యతాయుతంగా ప్రజలకు సేవలు అందించడం మరిచారా?

**జమ్మికుంట, సెప్టెంబర్ 19 ప్రజాతీర్పు**




జమ్మికుంట మున్సిపాలిటీ నాటి నుంచి నేటి వరకు వివాదాలకు, అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. ప్రజాసమస్యలను తీర్చాల్సిన ప్రజాప్రతినిధులు, పాలన అందించాల్సిన అధికారులు పరస్పర ఆరోపణలు, ప్రత్యారోపణలతో రచ్చకెక్కుతుండటంతో స్థానిక ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. తాజాగా మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్, కాంగ్రెస్ కౌన్సిలర్ల మధ్య సాగుతున్న "డీజిల్, టైర్ల పంచాయితీ", జెసిబి రిపేర్ అక్రమాలు మున్సిపల్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.

**నడవని వాహనాలకు డీజిల్ బిల్లులా? : కాంగ్రెస్ కౌన్సిలర్ల ధ్వజమెత్తు**

మున్సిపాలిటీలో శానిటరీ ఇన్స్పెక్టర్ అక్రమాలకు పాల్పడుతున్నారంటూ కాంగ్రెస్ కౌన్సిలర్లు తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. మున్సిపాలిటీలో అసలు తిరగని, షెడ్డుకే పరిమితమైన చెత్త తరలింపు వాహనాలకు, ఇతర యంత్రాలకు సైతం డీజిల్ బిల్లులు డ్రా చేస్తున్నారని వారు మండిపడ్డారు. అంతేకాకుండా, వాహనాలకు కొత్త టైర్లు మార్చకుండానే పాత టైర్లతోనే మమేకమై లక్షల రూపాయల నకిలీ బిల్లులు సృష్టించి ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని కౌన్సిలర్లు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. శానిటరీ విభాగంలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**సొంత వాహనాలకు డీజిల్ ఇవ్వలేదనే కక్ష..**

**శానిటరీ ఇన్స్పెక్టర్ కౌంటర్**

కాంగ్రెస్ కౌన్సిలర్ల ఆరోపణలపై శానిటరీ ఇన్స్పెక్టర్ అంతే ఘాటుగా స్పందించారు. కౌన్సిలర్లు తమ వ్యక్తిగత వాహనాలకు మున్సిపాలిటీ నుంచి అక్రమంగా డీజిల్ టోకెన్లు ఇవ్వాలని తనపై ఒత్తిడి తెచ్చారని, దానికి తాను నిరాకరించడం వల్లే తనపై కక్షగట్టి లేనిపోని అవినీతి ఆరోపణలు చేస్తున్నారని ఆయన ప్రత్యారోపణ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా టోకెన్లు ఇవ్వకపోవడమే తాను చేసిన నేరమా? అని ఆయన ప్రశ్నిస్తున్నారు.

**ప్రజాధనం తింటూ.. ఒకరిపై ఒకరు బురదజల్లుకుంటూ!**

ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సింది పోయి, ఇలా ఒకరిపై ఒకరు బహిరంగంగా అవినీతి ఆరోపణలు చేసుకుంటూ దూషించుకోవడంపై పట్టణ ప్రజలు తీవ్ర విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇరువర్గాల వాదనలను బట్టి చూస్తే మున్సిపాలిటీలో ఏదో ఒక రూపంలో ప్రజాధనం దుర్వినియోగం అవుతోందనేది స్పష్టమవుతోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**ఉన్నతాధికారుల చర్యలేవి?**

మున్సిపాలిటీలో జరుగుతున్న తతంగంపై పత్రికల్లో వార్తలు వస్తున్నా సంబంధిత ఉన్నతాధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరించడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆరోపణలు ప్రత్యారోపణల స్థాయి దాటి రోడ్డున పడినా, ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేయకపోవడం వెనుక అంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి జమ్మికుంట మున్సిపాలిటీలో జరుగుతున్న డీజిల్, టైర్ల బిల్లుల కుంభకోణం తోపాటు అన్ని వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# గణనాథుడి దీవెనలు అందరిపై ఉండాలి

- గణపతి హోమం కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్

**నర్సంపేట సెప్టెంబర్ 19 ప్రజా తీర్పు ప్రతినిధి**

నర్సంపేట మున్సిపల్ పరిధిలోని 25వ వార్డుకు చెందిన శ్రీరామ్ సేన కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నేడు గణపతి హోమం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్, తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం శ్రీలక్ష్మీరామానంద్ ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్, పీసీసీ సభ్యులు పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులు శ్రీరామ్ సేన కమిటీ సభ్యులపై, 25వ వార్డు ప్రజలపై, నర్సంపేట పట్టణ ప్రజలపై సమృద్ధిగా ఉండాలన్నారు, ఎంతో అత్యంత భక్తి శ్రద్దల మధ్య నిర్వహించే ఈ గణపతి నవరాత్రి ఉత్సవాలు ఇలాంటి ఆటంకాలు ఎదుర్కోకుండా సజావుగా జరగాలని మహా గణనాథుని వేడుకోవడం జరిగిందని అన్నారు, గణనాథుడి దీవెనలతో నర్సంపేట ప్రాంతం సుభిక్షంగా ఉండాలని గణనాథుడి ఆశీర్వాదాలతో నర్సంపేట ప్రాంతం అభివృద్ధి చెందాలని కోరుకోవడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో కాసరబాద ఉమా రవీందర్, మాదాసి రమాదేవి వెంకటేశ్వర్లు, ములుగు ధనలక్ష్మి భాస్కర్, కొంతం జీవనజ్యోతి నరేందర్, రేవూరి విశ్వజా కృష్ణారెడ్డి, స్వామిశెట్టి సుప్రియ నరేష్, మల్యాల శ్రీలత రాజు, అంచూరి చంద్రకళ కృష్ణమూర్తి, చాగంటి రజిత రమేష్, చీకటి శివమణి, స్వామిశెట్టి శేఖర్, గడ్డం పవన్, గీరగాని మణిదీప్, తదితరులు పాల్గొన్నారు..



## ఎంబీబీఎస్ సీటు ఎక్కడ వచ్చినా తానే ఫీజు కట్టి చదివిస్తానని మనోధైర్యం కల్పించిన హరీష్ రావు

**సిద్దిపేట (19సెప్టెంబర్ ప్రజా తీర్పు ):**

ఆపద ఉందంటే క్షణం ఆలస్యం చేయకుండా ఆపన్న హస్తం అందించేవాళ్ళు అరుదుగా ఉంటారు. ఇచ్చిన మాటను తూచా తప్పకుండా నిలబెట్టుకునే వాళ్లు కూడా నేటి సమాజంలో అరుదుగానే కనిపిస్తారు..." ఈ రెండు లక్షణాలను పుణికి పుచ్చుకొని ప్రజాసేవే పరమావధిగా నిలుస్తున్న నాయకుడు మన హరీష్ రావు . చేతికి ఎముక లేదన్నట్లుగా ఆయన సహాయం ఉంటుంది. ఆర్థికంగా , వైద్య పరంగా, సామాజికంగా, ఆధ్యాత్మికంగా, ఆలోచనపరంగా, విద్యాపరంగా, అభివృద్ధి పరంగా, సంక్షేమంగా ఇలా ఎన్ని విధాలుగా చెప్పినా హరీష్ రావు సేవాగుణం అనంతమైనది. లి తన ఇంటి తలుపు తట్టి తిరిగి వచ్చే వాళ్లలో సంతోషం , సంతృప్తి కనిపిస్తాయి. ఇలా వేలాది మందికి అనేక విధాలుగా పరిశ్రమ ద్వారా సహాయం అందింది. లి తాజాగా కొండంత కష్టంలో ఉన్న అఖిల అనే నిరుపేద విద్యార్థినికి అండగా నిలబడ్డారు హరీష్ రావు . నాలుగేళ్ల క్రితం తండ్రిని కోల్పోయి చదువుకునే ఆర్థిక స్తోమత లేక అఖిల తన బంధువులతో కలిసి హరీష్ రావు ని ఆశ్రయించింది. ఆయన స్వయంగా సిద్దిపేటలోని మెరిడియన్ విద్యా సంస్థల నిర్వాహకులతో మాట్లాడి అఖిలకు 9 , 10 తరగతిలతో పాటు ఇంటర్ చదువు చెప్పించారు. డాక్టర్ చదవాలని తన కోరికను మరింత ప్రోత్సహించి నీట్ పరీక్ష రాయమని సూచించారు. ఎంబీబీఎస్ సీటు ఎక్కడ వచ్చినా ఆ ఖర్చులు తానే అందిస్తానని అఖిలకు మాటిచ్చారు. తన ఇంటికి పిలిచి అఖిలతోపాటు ఆమె తల్లికి భోజనం పెట్టి మనోధైర్యంగా ఉండాలని ఎంబిబిఎస్ కాలేజీ సీటు గురించి టెన్షన్ పడవద్దని తాను చూసుకుంటానని కొండంత భరోసా కల్పించారు. అఖిల కల నెరవేరింది కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. శనివారం రోజున ఉదయం అఖిల స్వయంగా వచ్చి హరీష్ రావు ని కలిసి విషయం చెప్పడంతో ఆయన చాలా సంతోషించి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఖర్చులకు సరిపడా ట్యూషన్ ఫీజు, కాలేజ్ ఫీజు 70వేలు ఆర్థిక సాయం అందించారు. ఎంబిబిఎస్ తో పాటు, పీజీ వైద్య విద్య పూర్తయ్యేదాకా తానే చూసుకుంటానని మళ్లీ మాట ఇచ్చారు.

## అక్టోబర్ 15 నుంచి పెట్రోల్ బంకుల్లో యూపీఐ బంద్?

**మధ్యప్రదేశ్, ముంబై డీలర్ల హెచ్చరిక**

అక్టోబర్ 15 నుంచి మధ్యప్రదేశ్‌తో పాటు ముంబై మహానగరంలోని పెట్రోల్ బంకుల్లో యూపీఐ చెల్లింపులను నిలిపివేయనున్నట్లు పెట్రోల్ డీలర్లు హెచ్చరించారు. రూ. 2000కు మించిన లావాదేవీలపై విధించిన కొత్త మర్చంట్ డిస్కౌంట్ రేట్(ఎండీఆర్) నుంచి ఇంధన విక్రయదారులకు మినహాయింపు ఇవ్వకపోతే ఈ నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## అన్ని గురుకులాల్లో వంటగది, డైనింగ్ హాల్ పరిసరాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**సిద్దిపేట సెప్టెంబర్ 19 (ప్రజా తీర్పు)**



శనివారం కొండపాక మండలంలోని మహాత్మా జ్యోతి బాపూలే తెలంగాణ బీసీ బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్నం, బెండకాయ ఫ్రై, పప్పు, సాంబారు, పెరుగు గుడ్డులను పరిశీలించారు. వంటశాల, ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, భోజనం తయారీ విధానం తదితర అంశాలను పరిశీలించి సంబంధిత సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యత బాగుందని రోజు ఇలాగే చేయాలని వంట సిబ్బందిని ఆదేశించారు. స్టోర్ రూమ్ లో వంట సరుకులను తనిఖీ చేస్తూ నాణ్యమైన సరుకులనే మాత్రమే వాడాలని, సరుకుల పంపిణీ విద్యార్థుల మెస్ కమిటీ సమక్షంలో వంట సిబ్బంది కి అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన మరియు పరిశుభ్రమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల పరిసరాలు, వంటశాల, విద్యార్థినుల సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులకు ఆరోగ్యం, విద్యాభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సమర్థవంతంగా అందించేందుకు అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని పేర్కొన్నారు.

## గణనాథుడికి 108 ప్రసాదాలు

**జమ్మికుంట సెప్టెంబర్ 19 ప్రజాతీర్పు**



జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బొమ్మల గుడి ప్రాంగణంలో ప్రతిష్టించిన గణనాథుడికి శనివారం 108 ప్రసాదాలు సమర్పించారు. లంబోదరుడి కృపాకటాక్షాలు పట్టణ ప్రజలందరిపై ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్టు కమిటీ సభ్యులు వెల్లడించారు. ఆర్యవైశ్య మహిళలు భక్తిశ్రద్ధలతో భగవంతుడికి నైవేద్యంగా 108 ప్రసాదాలు తయారుచేయగా, పురోహితుడు భగవంతుడికి నివేదించారు. అనంతరం భక్తులందరూ భగవంతుని దర్శించుకున్నారు. ఈ ప్రసాదాలను ప్రజలకు భగవంతుడి ప్రసాదంగా ఆర్యవైశ్య పట్టణ సంఘం కమిటీ సభ్యులు వితరణ చేశారు. బొమ్మల గుడి ప్రాంగణంలో గణనాథుడి సన్నిధిలో భక్తజనులందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ దైవిక కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్

**ప్రకృతిని కాపాడితే.. ప్రకృతి మనల్ని కాపాడుతుంది..**

**సిద్దిపేట, సెప్టెంబర్ 19 (ప్రజా తీర్పు )**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టి నటువంటి వన మహోత్సవం, స్వచ్ఛత హీ సేవ 2026 కార్యక్రమాల్లో భాగంగా సిద్దిపేట పట్టణంలోని ఆదర్శనగర్ రోడ్డులో శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సిద్దిపేట ఆద్య పాఠశాల విద్యార్థులతో కలిసి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ మొక్కలు నాటారు. ఈ సంద ర్భంగా కమిషనర్ మల్లికార్జున్ మాట్లా డుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. "ప్రకృతిని కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుంది" అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని కోరారు. పట్టణంలో ఆరుబయట చెత్త వేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్వచ్ఛమైన, పచ్చని సిద్దిపేట నిర్మాణానికి ప్రజలు, విద్యార్థులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణపై అవగాహన కల్పించుకోవాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు,ఎన్విరాంన్మెంట్ ఇంజనీర్ అన్వేష్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మాసాయిపేట మండల కేంద్రంలో అంగన్వాడి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం

**( వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్) సెప్టెంబర్ 19**

మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో హైస్కూల్లో పోషణ మాసం ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా సూపర్వైజర్ మాధవి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు సరైన పోషకాహారము తీసుకునేలాగా చూడాలని తెలపడం జరిగింది. ఆకుకూరలు అన్ని రకాల పండ్లు చిరుధాన్యాలు ఎక్కువ పోషకాలు ఉన్న పదార్థాలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఆకుకూరలు చిరుధాన్యాలు పండ్లు పాలు గుడ్లు అన్ని పోషకలు విలువలు ఉన్న పదార్థాలు తీసుకోవాలని మరియు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు అనంతరం పోషణ అభియాన్ ప్రార్థన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాసాయిపేటలోని ఉన్న అంగన్వాడీ టీచర్స్, మరియు సిపిఎస్, జడ్. పి. హెచ్. ఎస్ స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డీయూఎస్‌యూ ఎన్నికల్లో ఏబీవీపీ విజయం

ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థి సంఘం (డీయూఎస్‌యూ) ఎన్నికల్లో ఏబీవీపీ ఘన విజయం సాధించింది. నాలుగు కీలక స్థానాల్లో మూడింటిని కైవసం చేసుకుంది. అధ్యక్షుడు, కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి పదవులను దక్కించుకోగా, కాంగ్రెస్ అనుబంధ సంస్థ ఎన్ఎస్‌యూఐ ఈ ఎన్నికల్లో ఓటమి చవిచూసింది. సంఘం అధ్యక్షుడిగా ఏబీవీపీకి చెందిన యశ్ దబాస్ ఎన్నికయ్యారు. రెండు క్యాంపస్‌లు కలిగి ఉన్న ఢిల్లీ యూనివర్సిటీలో 91 కాలేజీలు ఉండగా, 52కి ఎన్నికలు జరిగాయి. కాగా, గతంలో అరుణ్ జైట్లీ, విజయ్ గోయల్, మాకెన్, అల్కా లాంబా డీయూఎస్‌యూ అధ్యక్షులుగా పనిచేశారు.

# చెక్ పోస్టుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న మహిళా జనరల్ అసిస్టెంట్స్

- మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభనుచాటాలి
- ఇల్లందు ఏరియా జి. ఏం వి కృష్ణయ్య

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 19**



టేకులపల్లి :సెక్యూరిటీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న మహిళా జనరల్ అస్సిసేంట్స్ లకు చెక్ పోస్టుల్లో విధులు కేటాయించగా, వారు సమర్ధవంతంగా తమ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. మహిళలు ఏ రంగంలోనూ తక్కువ కాదని, సెక్యూరిటీ విభాగంలోని అన్ని కీలక విధుల్లోనూ తమదైన ప్రతిభను చాటుతున్నారని ఇల్లందు ఏరియా జియం వి. కృష్ణయ్య అన్నారు. ఈ సందర్భంగా కోయగూడెం చెక్ పోస్టును జియం వి. కృష్ణయ్య సందర్శించి, అక్కడ విధులు నిర్వహిస్తున్న మహిళా జనరల్ అస్సిసేంట్స్ సిబ్బంది పనితీరును పరిశీలించారు. చెక్ పోస్టు వద్ద లారీల రాకపోకలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ, లారీ నంబర్, డ్రైవర్ పేరు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర వివరాలను నమోదు చేయడంతో పాటు బ్రీత్ ఎనలైజర్ ద్వారా డ్రైవర్లను పరీక్షించి అనంతరం లారీలను అనుమతిస్తున్న తీరును పరిశీలించారు. అదేవిధంగా లోడింగ్ అనంతరం లారీలోని బొగ్గు పరిమాణం, బరువు తదితర వివరాలను తనిఖీ చేసి లారీలను పంపిస్తున్న విధానాన్ని జియం పరిశీలించారు. మహిళా జనరల్ అస్సిసేంట్స్ బాధ్యతా యుతంగా, అప్రమత్తంగా విధులు నిర్వహించడం పట్ల జియం సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని, సింగరేణి సెక్యూరిటీ విభాగంలోని కీలకమైన ప్రదేశాల్లో కూడా మహిళా సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించడం అభినందనీయమని జియం పేర్కొన్నారు. సెక్యూరిటీ విభాగంలో మహిళలకు మరిన్ని బాధ్యతలు అప్పగిస్తూ వారి ప్రతిభను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అంజిరెడ్డి , జూనియర్ ఇన్స్పెక్టర్ మల్లేష్, జమేదార్ ఈశ్వరయ్య, సెక్యూరిటీ గార్డ్స్ పాల్గొన్నారు.

# చిగురుమామిడి సమీక్షా సమావేశంలో సమస్యలపై గళమెత్తిన సర్పంచులు

- వైద్య సేవలో నిర్లక్ష్యంపై నిలదీత, విద్యుత్ సమస్యలు పేరుకు పోతున్నాయని మండిపాటు

**హుస్నాబాద్ సెప్టెంబర్ 19 రవీందర్ ప్రజా తీర్పు**




చిగురుమామిడి లో శనివారం జరిగిన మండల స్థాయి అభివృద్ధి సమీక్ష సమావేశంలో అనేక సమస్యలపై సర్పంచులు గళమెత్తారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల నిర్లక్ష్యంపై నిలదీశారు. విద్యుత్ సమస్యలు పేరుకుపోతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. మొత్తంగా ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు, సమస్యలపై అధికారులు స్పందించి సమాధానం ఇవ్వకపోవడంతో సర్పంచుల కోపం తారాస్థాయికి చేరింది. ఒకానొక సమయంలో ఇలాంటి సమీక్షా సమావేశాలు ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలే గాని పేరుకే నిర్వహించుకోవడం కాదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడం సర్పంచుల వంతు అయ్యింది. విద్యుత్ శాఖ తీరుపై సర్పంచ్ లు మార్క రాజ్ కుమార్ గౌడ్, కాటం సంపత్ రెడ్డి, జంగా శిరీష రెడ్డి, ఒంటెల కిషన్ రెడ్డి, గునుకుల మధుసూదన్ రెడ్డి, సాంబారి భారతమ్మ, సన్నిళ్ళ కవిత ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉన్నప్పటికీ విద్యుత్ అధికారులు పట్టించుకోవడంలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇక వైద్య ఆరోగ్యశాఖ అధికారుల తీరుపై ఉల్లంపల్లి సర్పంచ్ ఆలువాల శంకర్ నిలదీశారు. జ్వరాలు ప్రబలుతున్న ఈ సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారని, వైద్య ఆరోగ్యశాఖ అధికారుల్లో కనీసం చలనం కూడా లేదని రేకొండ సర్పంచ్ అల్లెపు సంపత్ మండిపడ్డారు. రేకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి నెలకొంది అన్నారు. వెంటనే నూతన ఆసుపత్రి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సమీక్షా సమావేశంలో డిమాండ్ చేశారు. అలాగే రవాణా సౌకర్యం లేదని బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థుల ఇబ్బందులు తీర్చాలని చెప్పారు. అనంతరం ప్రజాప్రతినిధులు తెలిపిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ చత్రు నాయక్, ఎంపీడీవో రామ్మోహనా చారి, తహసిల్దార్ కనకయ్య, సింగిల్ విండో చైర్మన్ చిట్టు మల్ల రవీందర్, ఆయా గ్రామాల సర్పంచులు ఆకవరం భవాని, చింత పూల నరేందర్, బోయిని రమేష్, పీచు సత్యనారాయణరెడ్డి, గోగూరి లక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.



## స్వచ్ఛత హి సేవాతో కళాశాల ప్రాంగణం శుభ్రం

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 19**

టేకులపల్లి: స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఎన్ ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల ప్రాంగణంలోని పరిసరాలను శుభ్రం చేసి, చెత్తాచెదారాన్ని తొలగించారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యకరమైన జీవనానికి ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బాబురావు బానోత్ పర్యవేక్షణలో కొనసాగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది సహకరించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛతపై తమ బాధ్యతను చాటుకున్నారు.



## గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి కోరశీ లక్ష్మి

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 19**

ఇల్లందు:ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో శ్రీ విఘ్న గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ ఎమ్మెల్యే సతీమణి కోరం లక్ష్మి స్థానిక కౌన్సిలర్ ఉల్లింగ విజయలక్ష్మి సతీష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్నిప్రారంభించారు. అనంతరం శ్రీ విఘ్న గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ ఎమ్మెల్యే సతీమణి కోరం లక్ష్మి స్థానిక కౌన్సిలర్ శ్రీమతి ఉల్లింగ విజయలక్ష్మి సతీష్ శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. శ్రీ విఘ్న గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలోభక్తులకుఅన్నప్రసాదాన్ని అందించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తులకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు స్వరూప, మడుగు వెంకటలక్ష్మి, వార్డు మహిళా అధ్యక్షురాలు వుట్ల జ్యోతి, వార్డు ప్రధాన కార్యదర్శి రోజా, రాజేష్, రావూరి వెంకట్, నమవరపు సంతోష్, నమవరపు శ్యామ్, ఇదుల ముత్తయ్య, శేఖర్, రవి, నవ్యతో పాటు శ్రీ విఘ్న గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## గునిగంటి సాయిలు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే...

### పాల్గోన్న బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు...

**కురవి సెప్టెంబర్ 19 (ప్రజా తీర్పు విలేఖరి)**

కురవి మండలం మోదుగులగూడెం గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గునిగంటి సాయిలు ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. ఇట్టి విషయాన్ని తెలుసుకొని శనివారం నాడు వారి ఇంటికి వెళ్లి గునిగంటి సాయిలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే,మాజీ మంత్రి డిఎస్ రెడ్యా నాయక్ తెలిపారు. వారి వెంట బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు బజ్జురి పిచ్చిరెడ్డి,బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవి నాయక్,సీనియర్ నాయకులు ఐలి నరహరి,మాజీ సర్పంచ్ గండి వెంకటమల్లు,పెద్దబోయిన శ్రీశైలం యాదవ్,కందిపాటి వెంకన్న,యూత్ నాయకులు ఐలి వీరేందర్ గౌడ్,వల్లపు యాకన్న,తీగుల రఫీ,గునిగంటి వీరన్న,గునిగంటి ఉపేందర్,గునిగుంటి వీరన్న(పెర్టిలైజర్), కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొనడం జరిగింది.

## పండుగ సీజన్‌లో ఉద్యోగాల జోరు

ప్రస్తుత పండుగ సీజన్‌లో లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశాలున్నాయి. జూలై నుంచి డిసెంబర్ మధ్యకాలంలో 2 లక్షల నుంచి 2.5 లక్షల సీజనల్, గిగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని సర్వేలు వెల్లడిస్తున్నాయి. తాజాగా అంతర్జాతీయ టెక్నాలజీ, డిజిటల్ ట్యాలెంట్ సొల్యుషన్స్ సేవల సంస్థ ఎన్ఎల్‌బీ సర్వీసెస్ విడుదల చేసిన నివేదికలోనూ ఈ విషయాన్ని స్పష్టంచేసింది. ప్రస్తుతం దేశంలో పండుగ సీజన్ ప్రారంభమైన ప్రస్తుత తరుణంలో ఈ–కామర్స్, క్విక్ కామర్స్, రిటైల్, లాజిస్టిక్స్, ఆతిథ్యం, ప్రయాణం, వినియోగదారుల సేవల రంగాలకు చెందిన వ్యాపార సంస్థలు ఏడాదిలోనే అత్యధిక డిమాండ్ ఉండే ప్రస్తుత పరిస్థితుల కోసం సన్నద్ధమవుతున్నాయని ఈ నివేదిక పేర్కొన్నది. ఈ పండుగ సీజన్ కార్మిక వర్గానికి ఒత్తిడి పరీక్షగా నిలువనున్నదని, యజమానులు ముందుగానే నియామకాలు చేపట్టడం, సాంప్రదాయ ప్రతిభా కేంద్రాలుగా మారుతుండటం, సాంకేతిక ఆధారిత సేవలకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ రంగంలో ప్రతిభ ఉన్నవారికి ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉంటున్నాయని ఎన్ఎల్‌బీ సర్వీసెస్ ఎస్‌వీపీ వరుణ్ సచ్‌దేవ తెలిపారు.



## ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షునిగా నందయ్య

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) సెప్టెంబర్ 19:**

ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండలం బొమ్మరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బొల్లి నందయ్యను ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం మండల శాఖ అధ్యక్షునిగా నియమిస్తూ ఆ సంఘం పెద్దపెల్లి జిల్లా శాఖ అధ్యక్షుడు లంక సదయ్య శనివారం నియామక ఉత్తర్వులు అందజేశారు. అంబేడ్కర్ సంఘానికి గత కొన్నేళ్లు గా నందయ్య చేస్తున్న సేవలను గుర్తించి మండల అధ్యక్షునిగా నియమించినట్లు సదయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన మండల శాఖ అధ్యక్షుడు బొల్లి నందయ్య మాట్లాడుతూ ధర్మారం మండలంలోని అన్ని గ్రామాలలో అంబేడ్కర్ సంఘం కమిటీలు వేసి సంఘం బలోపేతానికి మరింత కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో మండల అధ్యక్ష బాధ్యతలను అప్పగించిన జాతీయ, రాష్ట్ర, మండల శాఖ నాయకులకు నందయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర కార్యదర్శి పాల రాజేశం, సీనియర్ నాయకులు పెరుక బానేష్, ఆరుముల్ల బాపు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి సన్నిధిలో చిన్నారులు, పెద్దల కోలాటం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాసెప్టెంబర్ 19 (ప్రజా తీర్పు )**



కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని సుజాతనగర్ 21వ డివిజన్ గొల్లగూడెంలో వినాయకుడి విగ్రహం వద్ద భక్తిశ్రద్ధలతో కోలాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఒక బృందంగా, పెద్దలు మరో బృందంగా ఏర్పడి వేర్వేరు దుస్తుల్లో సంప్రదాయ కోలాటం ప్రదర్శించారు. ఆటపాటలతో చిన్నారులు, పెద్దలు ఉత్సాహంగా కోలాటం వేయడంతో గొల్లగూడెంలో పండుగ వాతావరణం నెలకొంది. వినాయకుడి సన్నిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు స్థానికులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. చిన్నారులు, పెద్దలు కలిసి కోలాటం ప్రదర్శించడాన్ని ప్రజలు ఆసక్తిగా తిలకిస్తూ వారిని ప్రోత్సహించారు. సంప్రదాయ కళలను ప్రోత్సహిస్తూ చిన్నారులు, పెద్దలు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన కోలాట ప్రదర్శన స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది.

## బుర్ర పెద్ద గంగయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి

**హుస్నాబాద్ సెప్టెంబర్ 19 రవీందర్ ప్రజా తీర్పు**



చిగురుమామిడి మండల కొండాపూర్ గ్రామానికి చెందిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల నాయకులు బుర్ర పెద్ద గంగయ్య గౌడ్ చిన్న కుమారుడు బుర్ర పరశు రాములు గౌడ్ తండ్రిగారైన శ్రీ :శే బుర్ర ఐలయ్య తొమ్మిది రోజుల క్రితం మరణం పట్ల ఈరోజు వారి గృహానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ప్రముఖ సంఘ సేవకులు వలస సుభాష్ చంద్రబోస్ కుటుంబాన్ని పరామర్శించి వారు సానుభూతిని వ్యక్తం చేశారు వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళు లర్పించారు వారు మాట్లాడుతూ బుర్ర ఐలయ్య గత 45 సంవత్సరాల క్రితం కొండాపూర్ గ్రామంలోని స్టేజి వద్ద సర్వే నంబర్ 118 లోని మూడు ఎకరాలు వారి సొంత భూమిని ఇల్లు కట్టుకున్న దానికి ప్రభుత్వానికి కొంత సాయంతో భూమి ఆరోజు ఇవ్వడం జరిగిందని ఆయన భూమి ఇవ్వడం పట్ల ప్రజలకు ఇళ్లస్థలాలు కు అప్పటి ప్రభుత్వం అందించారు ఆయన అన్నారు బుర్ర ఐలయ్య గౌడ్ మానవతవాదని వారు భూమి ఇవ్వడం గొప్ప విషయమని ఆయన సేవలను కొనియాడారు వారి వెంట హుస్నాబాద్ గౌడ జనం హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు పూదరి రవీందర్ గౌడ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం చిగురుమామిడి మండల నాయకులు తాళ్ల పెల్లి మల్లేశం సత్యం పూదరి మల్లేశం ఆంజనేయులు రాజయ్య బండారి వీరస్వామి బుర్ర రాజు గౌడ్ రాజశేఖర్ బొమ్మగాని బిక్షపతి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## సేవాలాల్ సప్త ముగింపు పూజకు అందరూ హాజరు కావాలి

**నర్సంపేట, సెప్టెంబరు 19 (ప్రజా తీర్పు న్యూస్ ప్రతినిధి ):**



నర్సంపేట మాదన్నపేట రోడ్‌లోని సేవాలాల్ మహారాజ్ ఆలయం సమీపంలో గోర్ సిక్వాడీ, గోర్ సేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల సేవాలాల్ సప్త పూజ కార్యక్రమం ఆదివారం ఘనంగా ముగియనుంది. ఈ సందర్భంగా సెప్టెంబర్ 20, 2026 ఆదివారం నిర్వహించనున్న సేవాలాల్ సప్త ముగింపు పూజ కార్యక్రమానికి నర్సంపేట నియోజకవర్గంలోని గోర్ బంజారా కుటుంబ సభ్యులు, సేవాలాల్ భక్తులు, గోర్ బంజారా పెద్దలు, యువతీ యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో కుటుంబ సమేతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గోర్ సిక్వాడీ,గోర్ సేన నాయకులు కోరారు. ఏడు రోజులుగా నిష్టతో నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ పూజ కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం భోగ్ బండారో కార్యక్రమాలను నిర్వహిస్తూ సేవాలాల్ మహారాజ్‌ను భక్తిశ్రద్ధలతో కొలుస్తున్నామని పేర్కొన్నారు. ముగింపు కార్యక్రమంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. గోర్ బంజారా సమాజం తమ ఆరాధ్య దైవమైన సత్ గరు సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు పొందేందుకు ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా గోర్ బంజారా సమాజం అంతా ఐక్యంగా పాల్గొని మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుందామనిగోర్ సిక్వాడీ,గోర్ సేన నాయకులు కోరారు.

# దళితవాడపై పక్షపాతమా?

- కొత్త కాలనీలకు భారీ రోడ్లు.. 40 ఏళ్ల దళితవాడకు గుంతల మట్టి రోడ్లు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సెప్టెంబర్ 19 (ప్రజా తీర్పు)**

చుంచుపల్లి మండలం నందా తండా గ్రామపంచాయతీలో అభివృద్ధి పనుల విషయంలో పక్షపాత ధోరణి అవలంబిస్తు న్నారంటూ స్థానికులు ఆరోపిస్తు న్నారు. ఇటీవల ఏర్పడిన బంజారాహిల్స్ ప్రాంతంలో భారీ రహదారుల నిర్మాణం చేపడుతు న్నప్పటికీ, సుమారు 40 ఏళ్ల చరిత్ర కలిగిన దళితవాడలో మాత్రం గుంతలతో కూడిన మట్టి రోడ్లే ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఇంటి నంబర్లకు డబ్బుల డిమాండ్?

కొత్తగా ఇళ్లు నిర్మించుకునే వారికి ఇంటి నంబర్లు మంజూరు చేయడానికి రూ.30 వేల వరకు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. భూ వివాదాలు, ఆక్రమణలకు సంబంధించిన వ్యవహారాల్లోనూ రూ.50 వేల వరకు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని వారు కోరుతున్నారు.



సర్పంచ్ ఆదేశాలకే స్పందన?

వార్డు సభ్యులు పారిశుద్ధ్యం, రహదారులు, ఇతర మౌలిక వసతుల సమస్యలను పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా తగిన స్పందన ఉండటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సర్పంచ్ ఆదేశాల మేరకే పనులు జరుగుతున్నాయనే విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. అన్ని వార్డులకు సమానంగా అభివృద్ధి పనులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

### పల్లె దవాఖాన స్థలంపైనా ఆరోపణలు

పంచాయతీలోని పల్లె దవాఖానకు కేటాయించిన స్థలంపై కూడా ఆక్రమణలకు సంబంధించిన ఆరోపణలు వినిపిస్తున్నాయి. దవాఖానకు ప్రహరీ, రహదారి వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని గతంలో వైద్యులు గ్రామసభల్లో కోరినా తగిన చర్యలు తీసుకోలేదని స్థానికులు చెబుతున్నారు.

### డీఎంహెచ్ఓ క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

నందా తండా గ్రామపంచాయతీలో నెలకొన్న పరిస్థితులపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవాలను పరిశీలించాలని గ్రామస్థులు కోరుతున్నారు. అభివృద్ధి పనులు, పారిశుద్ధ్యం, ఇంటి నంబర్ల మంజూరు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై సమగ్ర విచారణ చేపట్టి, ఆరోపణలు నిజమని తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ఆసియా అదిరేలా.. అట్టహాసంగా ఆసియా గేమ్స్ ప్రారంభోత్సవం

**ఆసియా అదిరేలా.. ఆసియా క్రీడాకారుల ప్రతిభను ప్రపంచానికి చాటే ఆటల పండుగ మొదలైంది. నిర్వహణ లోపాలు, ఇరుకైన వసతుల వివాదాలను పక్కనబెడుతూ 20వ ఎడిషన్ ఆసియా గేమ్స్ అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. శనివారం ఐచి-నగోయా వేదికగా హార్మోనిక్ హార్ట్‌బీట్ (హృదయాల స్పందన) అనే ప్రధాన ఇతివృత్తంతో సాగిన ప్రారంభోత్సవంలో ఆతిథ్య జపాన్ తన హైటెక్ పారిశ్రామిక శక్తిని, ప్రాంచీన సాంస్కృతిక మూలాలను ప్రపంచానికి చాటిచెప్పింది.**





ఆసియా క్రీడాకారుల ప్రతిభను ప్రపంచానికి చాటే ఆటల పండుగ మొదలైంది. నిర్వహణ లోపాలు, ఇరుకైన వసతుల వివాదాలను పక్కనబెడుతూ 20వ ఎడిషన్ ఆసియా గేమ్స్ అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. శనివారం ఐచి-నగోయా వేదికగా హార్మోనిక్ హార్ట్‌బీట్ (హృదయాల స్పందన) అనే ప్రధాన ఇతివృత్తంతో సాగిన ప్రారంభోత్సవంలో ఆతిథ్య జపాన్ తన హైటెక్ పారిశ్రామిక శక్తిని, ప్రాంచీన సాంస్కృతిక మూలాలను ప్రపంచానికి చాటిచెప్పింది. మిజుహో పార్క్ అథ్లెటిక్ స్టేడియంలో జరిగిన వేడుకల్లో అంతర్జాతీయ ఒలింపిక్ సమాఖ్య అధిపతి కోవర్ట్రీ, ఆసియా ఒలింపిక్ కౌన్సిల్ అధ్యక్షుడు అల్ థానీ సమక్షంలో జపాన్ చక్రవర్తి నరుహిటో క్రీడలను అధికారికంగా ప్రారంభించారు. అక్టోబర్ 4 వరకు జరిగే మెగా ఈవెంట్‌లో 45 దేశాల నుంచి దాదాపు 11 వేల మంది అథ్లెట్లు 43 క్రీడల్లో పోటీపడనున్నారు.

### సాంకేతికత, సంస్కృతిని జోడించి

1958 (టోక్యో), 1994 (హిరోషిమా) తర్వాత మూడోసారి ఆసియాడ్‌కు ఆతిథ్యమిస్తున్న జపాన్ ఆరంభ వేడుకల్లో తన మార్కును చాటుకుంది. దాదాపు రెండు గంటల పాటు సాగిన ఓపెనింగ్ అందరినీ ఆకట్టుకుంది. ఆసియా ఖండమంతా హృదయపూర్వకంగా అనుసంధానం కావాలనే భావనకు సంకేతంగా ప్రధాన వేదికను గుండె ఆకారంలో తీర్చిదిద్దారు. జపాన్ సాంప్రదాయ కాబుకి రంగాన్ని, పారిశ్రామిక నగరమైన నగోయా ప్రతీకగా జెండా ఊపుతున్న భారీ రోబోటిక్ హ్యాండ్‌ను ప్రదర్శించడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ప్రఖ్యాత వయోలిన్ విద్వాంసుడు టారో హకాసే సంగీతానికి అనుగుణంగా గుండె ఆకారపు రెక్కలున్న డ్రోన్లు, లేజర్ వెలుగులు స్టేడియాన్ని కాంతివంతం చేశాయి. వేదిక కింద నుంచి వచ్చిన 240 మంది డ్యాన్సర్లు ఆయా దేశాల క్రీడాకారులకు స్వాగతం పలుకుతున్నట్టుగా వెల్‌కమ్ అనే అక్షరాలను నృత్య రూపకంతో ఆవిష్కరించారు. వేడుకల రెండో భాగం ఐచి-నగోయా ప్రాచీన సంస్కృతిని, ఆధునిక సాంకేతిక ప్రతిభను ఆవిష్కరించింది. పాతకాలపు గడియారాల తయారీ నుంచి నేటి డిజిటల్ సాంకేతికత వరకు సాధించిన ప్రగతిని చాటుతూ నిర్వహించిన లేజర్ షో, ఎల్ఈడీ నృత్యాలు అలరించాయి. టార్చ్ రిలే ముగింపులో ప్రధాన జ్యోతిని వెలిగించడంతో ప్రారంభోత్సవం ముగిసింది.

### ఆకట్టుకున్న భారత మార్చ్‌పాస్ట్

46 జట్ల మార్చ్‌పాస్ట్‌లో భారత బృందం ఎంతో ఉత్సాహంగా ప్రవేశించింది. స్టార్ షూటర్ మను భాకర్ ముదురు నీలం రంగు చీరలో, కబడ్డీ స్టార్ పవన్ సెహ్రావత్ బంద్ గలా జాకెట్‌లో భారత జాతీయ పతాకాన్ని చేతబూని 150 మంది సభ్యుల క్రీడా దళాన్ని ముందుండి నడిపారు. సాంప్రదాయం ప్రకారం చివరగా అడుగుపెట్టిన జపాన్ జట్టుకు ప్రేక్షకుల నుంచి భారీ కరతాళ ధ్వనులు లభించాయి. జపాన్ ఈ క్రీడల్లో అత్యధికంగా 900 మందికి పైగా అథ్లెట్లను దించుతోంది.

### కిట్ ఆలస్యం.. మారిన భారత పతాకధారి

ప్రారంభోత్సవానికి ఎంపికైన భారత పతాకధారి చివరి నిమిషంలో మారడం చర్చనీయాంశమైంది. ముందుగా మను భాకర్‌తో కలిసి వెటరన్ అథ్లెట్ తజీందర్ సింగ్‌ను ఎంపిక చేశారు. కానీ, ఈ వేడుకల్లో పాల్గొనేందుకు ప్రత్యేకంగా తీసుకొస్తున్న దుస్తులు (సెరమోనియల్ కిట్) లగేజ్ నగోయా విమానాశ్రయానికి చేరుకోవడం ఆలస్యమైంది. దాంతో నిర్ణీత సమయానికి వేదికకు చేరుకోలేక తజీందర్‌పాల్ వేడుకకు దూరమయ్యాడు. అతని స్థానంలో గత ఆసియాడ్ పసిడి విజేత, కబడ్డీ స్టార్ పవన్ సెహ్రావత్‌ను పతాకధారిగా భారత ఒలింపిక్ సంఘం ఎంపిక చేసింది.



## గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 19**

రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని బెల్లంపల్లి పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపాల నిర్వాహకులతో మాట్లాడి నిమజ్జన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. మండపాల వద్ద శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నిమజ్జనం రోజున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి రమేష్ బెల్లంపల్లి రూరల్ ఇన్‌స్పెక్టర్ హనోక్, బెల్లంపల్లి పట్టణ పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగుడైన నేను సహాయం కోసం వేడుకుంటున్నాను

### అధికారులు స్వచ్ఛంద సంస్థలు నన్ను ఆదుకోవాలి

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 19**

శారీరకంగా వికలాంగుడైన నేను మానసిక వేదన అనుభవిస్తున్నాను అధికారులకు నా గోడు వెల్లడిస్తున్న అని సూర్యాపేట మండలం మూసి ప్రాజెక్ట్ ఆయకట్టు కింద ఉన్న దుబ్బ తండ నివాసిని ఆయన బాలు వేడుకుంటున్నాడు. పూర్తి వికలాంగుడైన నేను ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ మీద ఆధారపడుతున్నాను. నన్ను నమ్ముకొని వృద్ధురాలు అయినా మా అమ్మతో జీవిస్తున్నాను. నాయందు దయ ఉంచి ప్రభుత్వా పాలనాధికారులు ప్రతిపక్షాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు నాకు ఒక ట్రే స్కూటీ మూడు చక్రాల ద్విచక్ర వాహనమును ఇప్పించగలరని వేడుకుంటున్నాను. పలుమార్లు ప్రభుత్వాధికారులకు అర్జీ పెట్టిన పట్టించుకోవడం లేదు. నాయందు దయ ఉంచి ఆదుకోగలరని పత్రిక ముఖంగా మనవి. నా నెంబరు బాలు: 9494653739 దుబ్బ తండ సూర్యాపేట రూరల్.

## తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలి: శికారి గోపికృష్ణ

**కోరుట్ల, సెప్టెంబర్ 19 (ప్రజాతీర్పు)**



జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని రథాల పంపు ప్రాంతంలో ఏర్పాటు చేసిన విశ్వక్ సేన (ఫ్రెండ్స్) యూత్ వినాయక మండపంలో శనివారం ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు, బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ పాల్గొని వినాయక స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని, ప్రతి కుటుంబానికి శాంతి, ఐశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ విఘ్నేశ్వరుడు విజయాలు, శ్రేయస్సు ప్రసాదించాలని మనసారా ప్రార్థించినట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు, బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్, బీసీ యువ నాయకులు శికారి సుబ్రహ్మణ్య, నిమ్మల రంజిత్ కుమార్‌తో పాటు బీసీ యువజన సంఘం నాయకులు, భక్తులు స్థానిక యువకులు పాల్గొన్నారు. కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది.



## మెగా జాబ్ మేళాలో యువతకు ఉద్యోగ ఆఫర్ లెటర్లు అందజేసిన ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారు, రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 19**



కోదాడ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ సీసీఆర్ విద్యానిలయంలో యువతకు విస్తృతమైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన యువతీ యువకులకు కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారు, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు జాబ్ ఆఫర్ లెటర్లు అందజేశారు. వివిధ ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్లు అందజేస్తూ వారిని అభినందించారు. యువత తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు ఆకాంక్షించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను ఒకే వేదికపై అందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ మెగా జాబ్ మేళా యువతలో కొత్త ఆశలు, ఆత్మవిశ్వాసాన్ని నింపింది.



## భక్తిశ్రద్ధలతో గణేశ్ నవరాత్రులు

- ఒకే రంగు వస్త్రాల్లో మహిళల సామూహిక ప్రత్యేక పూజలు కుంకుమ అర్చనలు

**హుస్నాబాద్ సెప్టెంబర్ 19 రవీందర్ ప్రజా తీర్పు**

చిగురుమామిడి, మండలంలోని అరకాలపల్లెలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక శోభతో వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం మండలంలోని అరకాలపల్లె వినాయక మండపం వద్ద మహిళలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్రామానికి చెందిన మహిళలందరూ ఒకే రంగు దుస్తులు డ్రెస్ కోడ్ ధరించి, స్వామివారి సమక్షంలో సామూహిక కుంకుమార్చనలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని విఘ్నేశ్వరుడిని వేడుకున్నారు. అనంతరం నిర్వహించిన మహా అన్నదానంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఏటా ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల గ్రామంలో ఐక్యత, భక్తిభావం పెరుగుతాయని స్థానిక మహిళలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత చిట్యాల స్వాతి-తిరుమలరెడ్డి, గ్రామ మహిళలు, యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇక యాక్షన్ మోడ్‌లోకి..

అగ్ర హీరో ఎన్టీఆర్‌కు గాయం కారణంగా ఆయన తాజా చిత్రం 'డ్రాగన్' షూటింగ్‌కు బ్రేక్ పడిన విషయం తెలిసిందే. వైద్యుల సలహా మేరకు ఎన్టీఆర్ ఆరు వారాల విశ్రాంతిలో ఉన్నారు. తాజా సమాచారం ప్రకారం ఆయన దాదాపుగా కోలుకున్నారని తెలిసింది. అక్టోబర్ మొదటి వారంలో ఆయన 'డ్రాగన్' షూటింగ్‌లో పాల్గొనే అవకాశం ఉందని టాక్. దీంతో ఎన్టీఆర్ అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. అనుకున్న విధంగా వచ్చే ఏడాది జూన్‌లో చిత్రాన్ని విడుదల చేయాలనే సంకల్పంతో చిత్రబృందం ఉందని, దాంతో ఎన్టీఆర్ లేని సన్నివేశాలను ఈ నెలలోనే చిత్రీకరించేందుకు దర్శకుడు ప్రశాంత్‌నీల్ సన్నాహాలు చేస్తున్నారని తెలిసింది. ఎన్టీఆర్ గాయం కారణంగా షూటింగ్ ఏమాత్రం ఆలస్యం కాదని, అక్టోబర్‌లో ఆయన సెట్స్‌లోకి అడుగుపెట్టిన తర్వాత మరింత స్పీడ్‌గా చిత్రీకరణ జరుపుతామని మేకర్స్ ధీమాగా అన్నారు. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.



ప్రత్యేక డ్రెస్‌లో అనస్వర రాజన్



## లక్ష్యసాధనకై వ్యక్తి పోరాటం

సందీప్ కిషన్ నటించిన యాక్షన్ అడ్వెంచర్ మూవీ 'సిగ్మా'. తమిళనాడు ముఖ్యమంత్రి, ప్రముఖ నటుడు విజయ్ తనయుడు జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈచిత్రాన్ని లైకా ప్రొడక్షన్ పతాకంపై సుభాస్కరన్ నిర్మించారు. మైత్రీమూవీమేకర్స్, ఎన్వీఆర్ సినిమా సంస్థలు ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నాయి. తను కోల్పోయిన దాన్ని తిరిగి సాధించేందుకు ఓ వ్యక్తి చేసిన పోరాటమే ఈ సినిమా అని, డ్రగ్స్, గ్యాంబ్లింగ్‌కు సంబంధించిన 500కోట్ల భారీ రాకెట్ ఈ కథలో కీలకమని మేకర్స్ తెలిపారు. యాక్షన్ అడ్వెంచర్, ఫన్, ఎమోషన్ అంశాలతో జేసన్ సంజయ్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. తల్లీకొడుకు ఎమోషన్ ఈ సినిమాకు ప్రధాన బలమని తెలుస్తున్నది. ఫరియా అబ్దుల్లా ఇందులో కథానాయిక. అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రంలో రాజు సుందరం, శివ పండిట్, అన్షు తాసన్ కీలక పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: కృష్ణన్ వసంత్, సంగీతం: ఎస్.థమన్.

## పతక వేటకు భారత్ సై



మెగా గేమ్స్‌లో భారత్ ఆదివారం పలు ఆటల్లో బరిలోకి దిగనుంది. మూడు క్రీడల్లో పతక అవకాశాలున్నాయి. ఉషు, టెక్‌బాల్‌తో పాటు భారీ అంచనాలున్న షూటర్లు పతక వేట ప్రారంభించే చాన్సుంది. మహిళల 10మీ ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత, టీమ్ ఈవెంట్లలో వలారివన్, సోనమ్, విదర్శ బరిలో నిలిచారు. మహిళల టీ20 సెమీస్‌లో బంగ్లాదేశ్ పని పట్టి స్వర్ణ పతక పోరుకు చేరుకోవాలని హర్మన్‌ప్రీత్ కెప్టెన్సీలోని క్రికెట్ జట్టు పట్టుదలగా ఉంది. అదే సమయంలో పురుషుల, మహిళల హాకీ జట్లు ఒలింపిక్ బెర్త్‌పై గురి పెట్టాయి. పూల్-ఎ తొలి పోరులో పురుషుల జట్టు ఇండోనేషియాతో, మహిళల జట్టు ఉజ్బెకిస్థాన్‌తో తలపడతాయి. టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్‌లో మన జట్లు టీమ్ ఈవెంట్లతో పోటీని ఆరంభిస్తున్నాయి.

### నేడు భారత అథ్లెట్ల మెడల్ ఈవెంట్ల షెడ్యూల్

ఉషు: పురుషుల చాంగ్‌క్వాన్ ఫైనల్ సూరజ్ సింగ్- ఉదయం 5:30:

షూటింగ్: మహిళల 10మీ ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత, టీమ్ ఈవెంట్స్ వలారివన్, సోనమ్, విదర్శ-ఉదయం 6:15 నుంచి

టెక్‌బాల్ : మహిళల సింగిల్స్ కాంస్య పతక పోరు క్వీన్సీ డిసౌజా ఇ సకామోటో (జపాన్)-ఉదయం 6:30; మిక్స్‌డ్ డబుల్స్ కాంస్య పోరు క్వీన్సీ - అనస్ ఇ హోంగ్ మిన్ -గియా (వియత్నాం)-ఉదయం 7:00

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, RNI Reg no. APTEL/2001/5268 printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020